మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 40 వెల - రూ 5:00

తెలంగాణ జాతీయ దినపత్రిక

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnaga
Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yada



'మై ఓట్ మై వాయిస్' మిషన్‌లో భాగంగా

## ఐదు నిమిషాలు ఆలోచించి

# ఓటేయండి

### ఓటు హక్కును వినియోగించుకోండి



- ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది
- ప్రభుత్వాన్ని ఎన్నుకునే గొప్ప అవకాశం ఓటర్లకు సొంతం
- సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ పిలుపు

దిల్లీ (ప్రజా మంటలు):
సార్వత్రిక ఎన్నికల్లో పౌరులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని భారత ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ ప్రజలను కోరారు. ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో ఓటు హక్కుపై చైతన్యం కలిగించడానికి ఎన్నికల సంఘం 'మై ఓట్ మై వాయిస్' మిషన్‌లో భాగంగా ఓ వీడియోను విడుదల చేసింది.ఇందులో జస్టిస్ చంద్రచూడ్ మాట్లాడుతూ " ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది. దేశ పౌరులైన మనకు రాజ్యాంగం అనేక హక్కులను కల్పించింది. అలాగే ఈ ప్రజాస్వామ్య దేశంలో జరిగే ఎన్నికల్లో ఓటు వేయడం పౌరులుగా మన ప్రధాన బాధ్యత. ఐదు సంతవత్సరాలకు ఒకసారి మన దేశం కోసం ఐదు నిమిషాలు కేటాయించడానికి సాధ్యమవుతుంది కదా. ఓటు హక్కును వదులుకోవద్దని ప్రతిఒక్కరినీ అభ్యర్థిస్తున్నా. గర్వంగా ఓటు వేద్దాం. నా ఓటు నా వాయిస్" అని అన్నారు.దేశంలో ప్రభుత్వాన్ని ఎన్నుకునే గొప్ప అవకాశం ప్రజలకు ఉందని అందుకే రాజ్యాంగంలో 'భారత ప్రభుత్వం ప్రజలచే, ప్రజల కొరకు' అని రాసుందని చంద్రచూడ్ తెలిపారు.రాజ్యాంగం పౌరులైన మనకు అనేక హక్కులు కల్పించిందన్నారు.అయితే, ప్రతి ఒక్కరూ తనకు అప్పగించిన కర్తవ్యాన్ని నిర్వర్తించాలన్నారు. పౌరులకు రాజ్యాంగం కల్పించిన విధుల్లో ఒకటి ఓటు వేయడమన్నారు. గొప్ప మాతృభూమి పౌరులుగా బాధ్యతాయుతంగా ఓటు వేసే అవకాశాన్ని వదులుకోవద్దని అందరినీ అభ్యర్థిస్తున్నానన్నారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఐదు నిమిషాలు కేటాయించ వచ్చని.. గర్వంగా ఓటు వేయాలని సీజేఐ పిలుపునిచ్చారు. ప్రభుత్వాన్ని ఎన్నుకోవడంలో పౌరులకు పాత్ర ఉందని, అందుకే రాజ్యాంగంలో 'భారత ప్రభుత్వం ప్రజలచే.. ప్రజల కొరకు' అని రాసుందన్నారు.ఈ సందర్భంగా సీజేఐ ఆయన తొలిసారిగా ఓటరుగా ఓటు వేసిన సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. పోలింగ్ బూత్ వద్ద క్యూలో నిలబడి ఉన్నప్పుడు ఎంతో మిగతా 2లో..



- ఖచ్చితంగా 2లక్షల రుణమాఫీ చేసితీరుతాం
- వచ్చే వరిపంటకు 500 బోనస్‌తో కొనుగోలుచేస్తాం
- మెదక్ ప్రచారంలో సిఎం రేవంత్ స్పష్టీకరణ
- కేసీఆర్ మెదక్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు
- కేసీఆర్‌కు మరోసారి రేవంత్ హెచ్చరిక
- మెదక్ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్

బీజేపీ, బీఆరెఎస్ కు సీఎం రేవంత్ రెడ్డి

# మాస్ వార్నింగ్

## - కాంగ్రెస్ జోలికొస్తే చూస్తూ ఊరుకోం

మెదక్ (ప్రజా మంటలు):
కరెంట్ వైర్ కూడా నా లాగా సన్నగా ఉంటది , దాన్నిటచ్ చేస్తే షాకే సాలిడ్ గా ఉంటుంది ' అంటూ ఊసరవెల్లి సినిమాలో ఎన్టీఆర్ చెప్పిన డైలాగుల్ని రేవంత్ రెడ్డి.. రాజకీయ ప్రసంగాల్లో తనకు అన్వయించుకుని ..కేసీఆర్ హెచ్చరిస్తున్నారు. మెదక్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ నామనేషన్ కార్యక్రమంలో రేవంత్ పాల్గొని తర్వాత జరిగిన బహిరంగసభలో ప్రసంగించారు. కాంకాంగ్రెస్ పార్టీ పని అయిపోయిందని పిట్టలదొర కేసీఆర్ అంటుండు.. అదేమైనా నువు తాగే ఫుల్ బాటిలా అయిపోవడానికి. ఇక్కడున్నది రేవంత్ రెడ్డి.. హైటెన్షన్ కరెంట్ వైర్.. బిడ్డా టచ్ చేసి చూడు.. చూస్తూ ఊరుకోవడానికి నేను జైపాల్ రెడ్డి, జానారెడ్డిని కాదు.. మా ప్రభుత్వాన్ని పడగొడతామంటే ఉరికించి కొడతా జాగ్రత్త' అంటూ కేసీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి మాస్ వార్నింగ్ ఇచ్చారు. కారు పని అయిపోయిందని కార్ఖానాకు పోయిందని.. ఇక బయటకు రాదన్నారు. వచ్చే పదేళ్ల రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ పని అయిపోయిందని అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు ఆనాడు ఇక్కడి ప్రజలు మెదక్ గడ్డపై ఇందిరమ్మను గెలిపించారని సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు గుర్తుచేశారు. 1999 నుంచి 2024 వరకు 25 సంవత్సరాలు మెదక్ పార్లమెంట్ బీజేపీ, బీఆరెఎస్ చేతిలోనే ఉందన్నారు. ఆనాడు ఇందిరమ్మ తెచ్చిన పరిశ్రమలు తప్ప.. బీజేపీ, బీఆరెఎస్ ఈ ప్రాంతానికి చేసిందేం లేదని విమర్శించారు. పదేళ్ల బీఆరెఎస్ పాలనలో మెదక్ ప్రజలకు ఒరిగిందేం లేదు అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. 'దుబ్బాకలో గెలిపిస్తే కేంద్రం నుంచి నిధులు తెస్తానన్న రఘునందన్ రావును అడుగుతున్నా.. మేమంతా బస్సులేసుకుని దుబ్బాక వస్తాం. నువ్వు తెచ్చిన నిధులేంటో.. చేసిన అభివృద్ధి మిగతా 2లో..

## బీఆర్ఎస్‌లో పార్టీ నిర్మాణంలో

# లోపాలున్నాయి



- ఇద్దరు ఎమ్మెల్సీలపై అనర్హత వేటు పరిశీలిస్తున్నాం
- న్యాయబద్ధంగా చర్యలు తీసుకుంటాం
- గుత్తా సుఖేందర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్ (ప్రజా మంటలు):
తాను అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్‌ను కలిసేందుకు ప్రయత్నించా. ఆరు నెలలు ప్రయత్నించినా కలవడం సాధ్యం కాలేదు. ఇప్పటికైనా పార్టీ నిర్మాణంపై నాయకత్వంపై దృష్టి సారించాలి" అని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను పార్టీ మారుతున్నట్లు జరుగుతున్న ప్రచారం అవాస్తవమని అన్నారు. రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్నానని చెప్పారు. పదేళ్ల అధికారంలో ఉన్న భారాస ఇప్పుడు కష్టాల్లో ఉందన్న ఆయన.. పార్టీలో నిర్మాణ లోపం, అంతర్గత ప్రజాస్వామ్యం లోపించిందని తెలిపారు. ఎమ్మెల్యే కేంద్రంగా రాజకీయాలు చేయడం వల్లే పార్టీ కష్టాల్లో పడిందని అభిప్రాయపడ్డారు. "ఇద్దరు ఎమ్మెల్సీలపై అనర్హత వేటు వేయాలని భారాస ఫిర్యాదు చేసింది. వాటిని పరిశీలిస్తున్నాం. న్యాయబద్ధంగా, రాజ్యాంగ బద్ధంగా నిర్ణయం తీసుకుంటా. నా కుమారుడు అమిత్‌రెడ్డికి భారాస ఎంపీ టికెట్ ఇవ్వలేదనేది అవాస్తవం. ఆయన్ను ఎంపీగా పోటీలో దించాలని స్వయంగా కేసీఆర్ కోరారు. దానికి అమిత్ కూడా సిద్ధమయ్యారు. జిల్లాలోని నాయకుల నుంచి సహకారం అందలేదు. కొందరు నేతలు తామే పార్టీ మారుతున్నామని చెప్పారు. అందుకే అమిత్ పోటీ నుంచి వైదొలిగారు.కాగా జగదీశ్‌రెడ్డిగుత్తా సుఖేందర్‌రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి స్పందించారు. ఆయన చాలా సీనియర్ నాయకుడని, పార్టీ నిర్మాణంపై ఆయన మిగతా 2లో..

## ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలి

- ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకూడదు
- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్



హైదరాబాద్ (ప్రజా మంటలు):
ఎలాంటి ప్రలోభాలకు లోనవకుండా ఓటర్లు స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్. ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తో కలిసి ఓఃఊా బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు వికాస్ రాజ్.ఎండ కారణంగా ఓటర్లు ఇబ్బంది పడకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ప్రతీ ఒక్కరూ బాధ్యతగా ఓటేసి.. పాలకులను ఎంచుకోవాలని సూచించారు వికాస్ రాజ్. ఓటరు ఆన్లైన్ ద్వారా తమ ఓటు ఉందో లేదో చెక్ చేసుకోవాలని చెప్పారు. మిగతా 2లో..

## ఇరాక్‌లో దాడులు..

- ఈ పేలుళ్లకు కారణంపై రాని స్పష్టత

దిల్లీ (ప్రజా మంటలు):
ఇదిలా ఉండగా.. ఇరాక్‌లోని ఇరాన్ మద్దతున్న స్థావరాలపై శనివారం తెల్లవారుజామున దాడులు జరిగాయి. మొత్తం ఐదు పేలుళ్లు సంభవించగా.. ఈ ఘటనలో కనీసం ముగ్గురికి గాయాలైనట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించారు. ఈ పేలుళ్లకు కారణమేంటనేది ఇంకా స్పష్టత రాలేదు. తాజా ఘటనతో పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి.ఈ నెల 13న మూడు వందలకుపైగా డ్రోన్లు, క్షిపణులతో భారీ స్థాయిలో ఇజ్రాయెల్‌పై విరుచుకుపడినప్పటి నుంచి ఇజ్రాయెల్ ప్రతీకారంతో రగిలిపోతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఇరాన్‌లో పేలుడు శబ్దాలు మిగతా 2లో..

# రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్ర

- ఇండియా కూటమి అడ్డుకుంటుంది:రాహుల్

దిల్లీ (ప్రజా మంటలు):
ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. ప్రధాని దేశంలో అవినీతి పాఠశాలను నడుపుతున్నారని అన్నారు.భాజపా నేతలకు అవినీతి పాఠాలను ఆయన చక్కగా బోధిస్తున్నారని 'ఎక్స్' (ట్విటర్) వేదిక వ్యాఖ్యానించారు. "దేశంలో అవినీతి పాఠశాలను ప్రధాని మోదీ నడుపుతున్నారు. ఈ స్కూల్‌లో 'డొనేషన్ బిజినెస్' అనే కోర్స్‌లోని ప్రతీ అధ్యాయాన్ని స్వయంగా ఆయనే బోధిస్తున్నారు. మిగతా 2లో..






## త్వరలో అర్హులందరికీ

# రేషన్ కార్డులు

- మంత్రి పొన్నం 2లో..

## ప్రజా నాడి




# హైదరాబాద్‌లో జోరువాన

## - భారీ వర్షంతో చల్లబడిన నగరం - నేడు పలు జిల్లాల్లో వానలు

హైదరాబాద్, (ప్రజా మంటలు):
కొన్ని రోజులుగా ఉక్కపోతతో అల్లాడిపోతున్న తెలంగాణ చల్లబడింది. శుక్రవారం సాయంత్రం నుంచి హైదరాబాద్‌తోపాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. శనివారం ఉదయం హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో ఓ మోసతరు వర్షం కురిసింది. దాదాపు అరగంటపాటు అక్కడక్కడా పెద్ద జల్లులు పడ్డాయి. వారం రోజుల నుంచి చెబుతున్నట్టుగానే తెలంగాణలో ఉరుమురు మెరుపులతో కూడిన వర్షం కురుస్తూనే ఉంది. వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మిగతా 2లో..





## నన్ను ఓడించేందుకు దేశవిదేశాల్లోకి శక్తులు ఏకమవుతున్నాయి

- బెంగళూరు ఎన్నికల ప్రచారంలో మోదీ

బెంగళూరు (ప్రజా మంటలు): తనను అధికారంలో నుంచి తొలగించేందుకు దేశ, విదేశాల్లోని శక్తిమంతులైన వ్యక్తులు చేతులు కలిపినట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు.లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కర్ణాటక లోని చిక్కబళ్లాపురలో నిర్వహించిన ప్రచార సభలో మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి

### ఐదు నిమిషాలు ఆలోచించి ఓటేయండి

ఉత్సాహంగా అనిపించిందన్నారు. న్యాయవాదిగా పని చేస్తున్న సమయంలో ఓటు వేయడంలో విఫలం కాలేదన్నారు. దేశ పార్లమెంట్ ఎన్నికలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఏడు విడుతల్లో ఎన్నికలు నిర్వహించనున్న విషయం తెలిసిందే. తాను మొదటి సారి ఓటు వేయడానికి చూపిన ఉత్సాహాన్ని, ఓటు వేసినప్పుడు కలిగిన ఆనందాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. ఏప్రిల్ 19న ప్రారంభమైన లోక్‌సభ ఎన్నికలు జూన్ 1వరకు జరగనున్నాయి. ఏడు దశల్లో నిర్వహిస్తున్న ఈ ఎన్నికల ఫలితాలను జూన్ 4న ప్రకటిస్తారు.

## ఓటు హక్కును స్వేచ్ఛందంగా వినియోగించుకోవాలి

ఎన్నికల సంఘం సూచించిన 12 గుర్తింపు కార్డుల ద్వారా ఏదో ఒకటి చూపించైన ఓటు హక్కు వినియోగించుకోవచ్చుని వికాస్ రాజ్ తెలపారు. ఓటుపై అవగాహన కల్పించేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు ఆర్టీసీ ఎండీ సజ్జనార్. ఓటింగ్ శాతం పెరిగేలా ప్రతీ ఒక్కరూ పోలింగ్ లో పాల్గొనాలని.. యువత ముందుకొచ్చి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు సజ్జనార్. ఎంజీబీఎస్ లో ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం చాలా ప్రజలకు ఉపయోగపడుతుందని తెలిపారు.

### బీజేపీ, బీఆరెఎస్ కు సీఎం రేవంత్ రెడ్డి మాస్ వార్నింగ్

ఏంటో చూపించు. పదేళ్లు మోదీ ప్రధానిగా ఉన్నారు. కేసీఆర్ సీఎం గా ఉన్నారు. ఈ పదేళ్లలో వీళు తెచ్చిన పరిశ్రమలు ఎన్ని? చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాకే ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లిడించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యాన్ని అందించే ప్రజా పాలన కాంగ్రెస్ సొంతం అని తెలిపారు. రూ.22,500 కోట్లతో పేదలకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు అందిస్తున్నాం, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందించి ఆడబిడ్డలను ఆదుకుంటున్నాం అని అన్నారు. తాము ఆడబిడ్డల కళ్లలో ఆనందం చూస్తుంటే.. కడుపు మండిన మోదీ, కేసీఆర్ కాంగ్రెస్ ను ఓడించేందుకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతీ పేదవాడికి సంక్షేమ ఫలాలను అందించే బాధ్యత తమదని భరోసా ఇచ్చారు. మల్లన్న సాగర్, రంగనాయక్ సాగర్ రైతుల భూములు గుంజుకున్న దుర్మార్గుడు బీఆరెస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి అని ఫైర్ అయ్యారు.

**మోదీ, కేసీఆర్ మెదక్ ప్రాంతాన్ని ఎప్పుడూ పట్టించుకోలేదు: రేవంత్‌రెడ్డి**

మెదక్: ఏడుపాయల దుర్గమ్మ, మెదక్ చర్చి సాక్షిగా చెబుతున్నా.. ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ చేసి తీరుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా నీలం మధు నామినేషన్ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. "రాష్ట్రంలో రూ.22,500 కోట్లతో 4.5లక్షల ఇళ్లు నిర్మించాలని ఇందిరమ్మ గృహనిర్మాణ పథకం ప్రారంభించాం. పేదోడికి సొంత ఇల్లు ఉంటే గౌరవంగా జీవిస్తారు. కాంగ్రెస్‌ను ఓడించి.. ఇచ్చే ఇళ్లను రద్దు చేయాలని దిల్లీలో ఉండే మోదీ, గజ్వేల్‌లో ఉండే కేసీఆర్ కుట్రలు చేస్తున్నారు. పేదవాడి కళ్లలో ఆనందం చూసి ఓర్వలేకపోతున్నారు. వచ్చే వరి పంటను రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేసే బాధ్యత నాది. పదేళ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోదీ మోసం చేశారు. మీ బ్యాంకు ఖాతాల్లో రూ.15లక్షలు వేస్తామన్నారు.. ఒక్క రూపాయి అయినా వేశారా? దిల్లీలో రైతులను చంపిన భాజపాను బొంద పెట్టాలి. మోదీ, కేసీఆర్ ఏనాడూ మెదక్ ప్రాంతాన్ని పట్టించుకోలేదు. ఈ ప్రాంతానికి కేంద్రం ఏదైనా పరిశ్రమ ఇచ్చిందా? మల్లన్నసాగర్‌లో వేల ఎకరాలు గుంజుకున్నది ఎవరో మనకు తెలియదా? ఆనాడు కలెక్టర్‌గా ఉండి పేదల భూములు గుంజుకున్న వ్యక్తే.. నేడు భారాస అభ్యర్థి. కాంగ్రెస్‌పై చెయ్యి వేస్తే మాడి మసైపోతారు. నేను జైపాల్‌రెడ్డి, జానారెడ్డిని కాదు.. జాగ్రత్తగా ఉండాలి. పదేళ్ల ఇక్కడే ఉంటాం.. ఎవరు వస్తారో రండి. కాంగ్రెస్ కష్టాల్లో ఉన్నప్పుడు మెదక్ ప్రజలు ఇందిరమ్మను గెలిపించారు. ఇందిరాగాంధీ.. హైదరాబాద్‌కు అనేక పరిశ్రమలు కేటాయించారు. బీహెచ్‌ఈఎల్, బీడీఎల్, ఇక్రిశాట్‌ను ఇచ్చారు. పేద ముదిరాజ్ బిడ్డకు ఎంపీ టికెట్ ఇచ్చాం.. గెలిపించే బాధ్యత మీదే" అని రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, పలువురు కాంగ్రెస్ నేతలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో పార్టీ నిర్మాణంలో లోపాలున్నాయి

సలహాలు తీసుకుంటామని అన్నారు. ఏ పార్టీ ఎలా ఉందనే విషయాలు గుత్తాకు బాగా తెలుసని వ్యాఖ్యానించారు. గుత్తా మాట్లాడిన అంశాలపై ఎంపీ ఎన్నికల తర్వాత చర్చిస్తామన్నారు. ఆయన వ్యాఖ్యలకు రాజకీయ ప్రాధాన్యత లేదని చెప్పారు.

### రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్ర

దానాన్ని కూడా వ్యాపారంగా ఎలా మార్చాలో మోదీ వివరిస్తారు. సోదాలు నిర్వహించి విరాళాలు ఎలా సేకరించాలి? విరాళాలు తీసుకున్న అనంతరం ఒప్పందాల పంపిణీ ఎలా చేయాలి? అనే అంశాలను వివరిస్తారు" అని రాహుల్ ఆరోపించారు. అయితే, కాషాయ పార్టీలోని ప్రతి నేతకూ ఈ కోర్సును తప్పనిసరి చేసిందన్నారు. అవినీతిపరుల నేర మరకలను వాషింగ్ మెషీన్‌లా కడిగేస్తోందంటూ భాజపాను ఉద్దేశిస్తూ విమర్శలు గుప్పించారు. ఏజెన్సీలను రికవరీ ఏజెంట్లుగా మార్చి 'బెయిల్', 'జైలు' అనే గేమ్‌ను ఎలా ఆడాలో వివరించగలదన్నారు. అవినీతికి భాజపా నిలయంగా మారిందని విమర్శించారు. ఒక వేళ సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే మోదీ నడుపుతున్న అవినీతి పాఠశాలతో పాటు ఈ కోర్సును పూర్తిగా మూసివేస్తుందని అన్నారు.

## ఇరాక్‌లో దాడులు..

వినిపించడంతో ప్రతీకార దాడులు మొదలైనట్లు అంతా భావించారు. అయితే, ఇరాన్ మాత్రం ఖండించింది. తమ గగనతలంలో కనిపించిన అనుమానాస్పద వస్తువులను యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ తుపాకులతో నేలకూల్చామని, ఆ సందర్భంగా పేలుళ్లు జరిగాయని పేర్కొంది. ఇజ్రాయెలే దాడి చేసినట్లు అధికారికంగా ప్రకటించలేదు. అటు టెల్ అవీవ్ కూడా దీనిపై స్పందించేందుకు నిరాకరించింది.

## మోకాళ్లపై యాత్రలు చేసినా కేసీఆర్‌ను నమ్మరు - భాజపా ఎంపీ లక్ష్మణ్

హైదరాబాద్ (ప్రజా మంటలు): వికసిత్ భారత్ తరహాలో వికసిత్ తెలంగాణ పత్రాన్ని త్వరలోనే విడుదల చేస్తామని భాజపా రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ అన్నారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా 102 స్థానాలకు ఎన్నికలు పూర్తయ్యాయని.. 21 రాష్ట్రాల్లో ఓటింగ్ సరళి చూస్తుంటే మోదీ మేనియా స్పష్టంగా కనిపిస్తోందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో 12 సీట్లు



గెలుస్తామనే నమ్మకం ఉందని చెప్పారు. మోదీ చరిష్మాను భారాస, కాంగ్రెస్ జీర్ణించుకోలేక పోతున్నాయన్నారు. "20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని కేసీఆర్ అంటున్నారు. ఆలోపే రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ హస్తం పార్టీలోకి వెళ్తున్నట్లు ప్రకటించారు. మరోవైపు రేవంత్‌రెడ్డి అభద్రతా భావంలో ఉన్నారు. ఆయన పాలన ఓటమికి దారులు వెతుక్కుంటున్నట్లు ఉంది. కేసీఆర్, కేటీఆర్‌కు అహంకారం తగ్గలేదు, అధికారం లేకుండా ఉండలేకపోతున్నారు. కేసీఆర్ బస్సుయాత్ర కాదు.. మోకాళ్ల యాత్ర చేసినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు. పదేళ్ల అవినీతితో విసుగు పుట్టి ఆయన్ను ఇంటికే పరిమితం చేశారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కనుమరుగయ్యే పరిస్థితుల్లో ఉంది. కాంగ్రెస్, భారాసలకు భవిష్యత్ లేదు" అని లక్ష్మణ్ అన్నారు.

# హైదరాబాద్‌లో జోరువాన



రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయి. కొన్ని చోట్ల వడగళ్ల వాన కూడా పడుతోంది. ఉక్కబోతతో ఉక్కిరిబిక్కిరవుతున్న హైదరాబాద్ నగర వాసులకు కాస్త ఊరట లభించించింది. నగరంలోని పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తున్నది. రాజేంద్రనగర్, తుర్కయంజాల్, కొత్తపేట, సరూర్‌నగర్, నాగోల్, చైతన్యపురి, చంపాపేట, సైదాబాద్, శంషాబాద్, ఆదిబట్ల, చార్మినార్, నాంపల్లి, మలక్‌పేట్, దిల్‌సుఖ్‌నగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, కాచిగూడ, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, అశోక్‌నగర్, బాగ్లింగంపల్లి, రాంనగర్, అడిక్‌మెట్, ఖైరతాబాద్, లక్డీకపూల్, తార్నాక, ఓయూ క్యాంపస్, హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్, ఉప్పల్, నారాయణగూడ, హిమాయత్‌నగర్, లిబర్టీ, బషీర్‌బాగ్, లంగర్‌హౌస్, కార్వాన్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, మెహదీపట్నం, మాసబ్‌ట్యాంక్, మాదాపూర్, బడంగ్‌పేట, జల్‌పల్లిలో వర్షం కురుస్తున్నది. దీంతో నగరమంతా ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ఆకాశం మేఘావృతమై ఉన్నది. శనివారం ఉదయం నుంచి చల్లని గాలులు వీస్తుండటంతో పొద్దున 7 గంటల నుంచే సూర్యుని సెగలతోపాటు వడగాల్పులతో సతమతమవుతున్న నగర ప్రజలు ఊపిరిపీల్చు కుంటున్నారు. కాగా, భానుడి భగభగలతో రాష్ట్రమంతా నిప్పుల కొలిమిని తలపిస్తున్నది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు పెరిగాయి. వడగాలులు, ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. శుక్రవారం రాష్ట్రంలోనే అత్యధికంగా మంచిర్యాలలో 45.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. రాష్ట్రంలోని నగరాలు, పట్టణాల్లో మధ్యాహ్నం వేళ రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. కొన్ని ప్రాంతాల్లో కర్ఫ్యూ వాతావరణం కనిపించింది. రాష్ట్రంలో శుక్రవారం ఒక్కరోజే వడదెబ్బ సోకి ఐదుగురు వ్యక్తులు మృత్యువాత పడ్డారు. రాబోయే రోజుల్లో గరిష్ఠంగా 2 నుంచి 3 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ నెల 22, 23 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా అకడకడా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ తెలిపింది. ఎండల నేపథ్యంలో మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల మధ్య బయటకు వెళ్లొద్దని వైద్య, ఆరోగ్య శాఖ సూచించింది. తప్పక వెళ్లేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు, గర్భిణులు చాలా జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.

**నేడు పలు జిల్లాల్లో వర్షం..**

హైదరాబాద్: రానున్న మూడు గంటల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. హైదరాబాద్, జగిత్యాల, జనగామ, మహబూబ్‌నగర్, మేడ్చల్ మల్కాజిగిరి, నాగర్‌కర్నూల్, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, రంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్, హనుమకొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో వానలు పడుతాయని వెల్లడించింది. కాగా, ఇప్పటికే హైదరాబాద్‌తోపాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో శనివారం ఉదయం వర్షం కురిసింది. హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్, తుర్కయంజాల్, కొత్తపేట, సరూర్‌నగర్, నాగోల్, చైతన్యపురి, చంపాపేట, సైదాబాద్, శంషాబాద్, ఆదిబట్ల, చార్మినార్, నాంపల్లి, మలక్‌పేట్, దిల్‌సుఖ్‌నగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, కాచిగూడ, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, అశోక్‌నగర్, బాగ్లింగంపల్లి, రాంనగర్, అడిక్‌మెట్, ఖైరతాబాద్, లక్డీకపూల్, తార్నాక, ఓయూ క్యాంపస్, హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్, ఉప్పల్, నారాయణగూడ, హిమాయత్‌నగర్, లిబర్టీ, బషీర్‌బాగ్, లంగర్‌హౌస్, కార్వాన్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, మెహదీపట్నం, మాసబ్‌ట్యాంక్, మాదాపూర్, బడంగ్‌పేట, జల్‌పల్లిలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది.

## నన్ను ఓడించేందుకు దేశవిదేశాల్లోకి శక్తులు ఏకమవుతున్నాయి - బెంగళూరు ఎన్నికల ప్రచారంలో మోదీ



మోదీ పాల్గొని ప్రసంగించారు. "మాతృమూర్తులు, సోదరీమణులు ఇక్కడికి పెద్దసంఖ్యలో వచ్చారు. కుటుంబపోషణలో భాగంగా మీరు ఎదుర్కొంటున్న సవాళ్లు, చేస్తోన్న పోరాటం గురించి తెలుసు. దేశ, విదేశాల్లోని శక్తిమంతులైన వ్యక్తులు నన్ను అధికారం నుంచి తొలగించేందుకు ఏకమయ్యారు. కానీ.. నారీ, మాతృశక్తుల ఆశీర్వాదంతో వారితో పోరాడగలుగుతున్నాను. మహిళల భద్రతే నా ప్రాధాన్యం" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రతిపక్ష 'ఇండియా' కూటమిలో దిశానిర్దేశం చేసేందుకు ఒక్క నాయకుడూ లేడని ప్రధాని మోదీ ఈసందర్భంగా ఎద్దేవా చేశారు. అందులోని భాగస్వామ్య పక్షాలకు ఎటువంటి భవిష్యత్తు కార్యాచరణ లేదని, వాటి చరిత్ర అంతా కుంభకోణాలతో నిండిఉందని విమర్శలు గుప్పించారు. 102 స్థానాల్లో శుక్రవారం నిర్వహించిన తొలిదశ పోలింగ్.. ఎన్డీయే, 'వికసిత్ భారత్'కు అనుకూలంగా సాగిందని చెప్పారు. సభలో భాగంగా వేదిక పంచుకున్న మాజీ ప్రధాని, జేడీఎస్ అధినేత దేవగౌడపై మోదీ ప్రశంసలు కురిపించారు. 90 ఏళ్లలోనూ ఆయన ఉత్సాహం, నిబద్ధత తనలో స్ఫూర్తి నింపినట్లు తెలిపారు. జేడీఎస్ గతేడాది సెప్టెంబరులో ఎన్డీయేలో చేరిన విషయం తెలిసిందే. ఇదిలాఉండగా.. మొత్తం 28 స్థానాలున్న కర్ణాటకలో రెండు విడతల్లో (ఏప్రిల్ 26, మే 7) పోలింగ్ నిర్వహించనున్నారు.

ట్యాక్స్ సిటీని ట్యాంకర్ సిటీగా మార్చిన కాంగ్రెస్

ట్యాక్స్ సిటీని కాంగ్రెస్ ట్యాంకర్ సిటీగా మార్చిందని ప్రధాని మోదీ ఎద్దేవా చేశారు. వ్యవసాయం నుంచి పట్టణ మౌలిక సదుపాయాల వరకు బడ్జెట్‌లో కోత పెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ దృష్టి కేవలం అవినీతిపైనే ఉందన్న మోదీ, బెంగళూరు సమస్యలపై కాదన్నారు. అభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని స్పష్టం చేశారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కర్నాటకలోని చిక్కబల్లాపూర్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్, భారత్ కూటమి పాలనలో కర్ణాటకలో బాంబులు పేలుతున్నాయన్నారు. భజన, కీర్తనలు చేస్తున్న వారిపై దాడులు జరుగుతున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యర్థులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్న ప్రధాని.. మోదీ లక్ష్యం దేశాభివృద్ధే అన్ని స్పష్టం చేశారు. కాంగ్రెస్ దాడులు చేస్తున్నారు, అభివృద్ధి పనుల్లో బీజేపీ బిజీగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో భారత ఆర్థిక వ్యవస్థ అధ్వాన్నంగా ఉందని, భారతీయ బ్యాంకులు సంక్షోభంలో ఉన్నాయని, మోసాలు విదేశీ పెట్టుబడిదారులను ఇబ్బందులకు గురిచేశాయని ప్రధాని మోదీ గుర్తు చేశారు. కానీ నేటి పరిస్థితుల్లో ప్రపంచ దేశాలు భారత్‌తో అనుసంధానం కావాలని, భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని కోరుకుంటున్నా యన్నారు. భారతదేశం రికార్డు స్థాయిలో ఎగుమతులు చేస్తోంది. గతంలో భారతదేశం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండేది, కానీ ఇప్పుడు భారతదేశం మొదటి ఐదు ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉందన్నారు. 2014కు ముందు చాలా పరోక్ష పన్నులు ఉండేవని ప్రధాని మోదీ అన్నారు. అయితే జీఎస్టీ అమల్లోకి వచ్చాక పరోక్ష పన్నులు తగ్గాయి. ఇది వేల రూపాయలు ఆదా చేయడంలో సహాయపడింది. గతంలో దాదాపు రూ.400 ఉండే ఎల్ఈడీ బల్బు ఇప్పుడు రూ.40 మాత్రమే పలుకుతుందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు శరవేగంగా సాగుతున్నా యని ప్రధాని మోదీ అన్నారు. 2014లో మెట్రో నెట్‌వర్క్ 17 కిలోమీటర్లు మాత్రమే ఉండగా ఇప్పుడు అది 70 కిలోమీటర్లకు పైగా పెరిగింది. 2014, 2019లో రికార్డు ఓట్లతో విజయం సాధించామని, దాని ఫలితమే బలమైన ప్రభుత్వమని అన్నారు. ఇప్పుడు 2024లో బలమైన ప్రభుత్వం ఏర్పడితే దేశ ప్రగతికి కీలక నిర్ణయాలు తీసుకోవచ్చని మోదీ అన్నారు.

## ప్రవీణ్ దార్శనికుడు - కేటీఆర్ కితాబు

హైదరాబాద్ (ప్రజా మంటలు):



సంచలనాలకు, సంస్కరణలకు, సరికొత్త ఆలోచనలకు పెట్టింది పేరు బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నల్లమల ప్రాంతంలో పుట్టిన ఆయన తన ఆరేండ్ల పదవీకాలాన్ని వదులుకొని బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం బహుజనవాదాన్ని భుజాన ఎత్తుకొని ప్రజాసేవలోకి అడుగుపెట్టారని చెప్పారు. ఐపీఎస్‌గా పదవీలో ఉన్నప్పుడు పోలీస్ వ్యవస్థలో ఎన్నో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌కి ఆయనే ఆద్యుడని వెల్లడించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తోపాటు ఐక్యరాజ్యసమితి కోసం ఒకప్పటి యుగోస్లావియాలో కూడా పని చేశారని గుర్తుచేశారు. తన సేవలకు గాను రాష్ట్రపతి పురస్కారం, యునైటెడ్ నేషన్స్ పోలీస్ మెడల్, పోలీస్ గ్యాలంట్రి మెడల్ వంటి ఎన్నో అత్యున్నత పురస్కారాలను అందుకున్నారని తెలిపారు. తెలంగాణ ఏర్పడ్డాక కేసీఆర్ నాయకత్వంలో జరిగిన గురుకుల విద్యావిప్లవంలో ప్రవీణ్ కుమార్ నిర్వహించిన పాత్ర అమోఘమైనదని చెప్పారు. సాంఘిక సంక్షేమ గురుకులాల ద్వారా ఎందరో బలహీనవర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నత చదువులు అందుకోవడానికి, ప్రతిష్టాత్మక విద్యాలయాల్లో సీట్లు సంపాదించడానికి.. జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో క్రీడలో రాణించడానికి తన తోడ్పాటును అందించారని తెలిపారు. ప్రవీణ్ కుమార్ ఇప్పుడు నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా మన ముందుకు వస్తున్నారని వెల్లడించారు. సమర్థత గల నాయకులు పార్లమెంట్‌లో ఉంటే ఆ పదవికి వన్నె తేవడం ఖాయమని, మన సమస్యల పరిష్కారం తథ్యమన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గళం.. నాగర్‌కర్నూల్‌కు బలమంటూ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కాగా, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై బీఆర్ఎస్ పార్టీ ఓ వీడియోని విడుదల చేసింది.

## ప్రసారభారతికి కాషాయ రంగు - మండిపడ్డ విపక్షాలు

దిల్లీ (ప్రజా మంటలు): ప్రభుత్వ ప్రసార సంస్థ 'దూరదర్శన్ వివాదంలో చిక్కుకుంది. దాని వార్తా మాధ్యమం అయిన 'డీడీ న్యూస్' లోగో రంగు మార్చడమే ఇందుకు కారణం. గతంలో ఈ లోగో ఎరుపు రంగులో ఉండగా.. ఇటీవల దాన్ని కాషాయ (ఆరెంజ్) రంగులోకి మార్చారు. ఈ విషయాన్ని సంస్థ అధికారికంగా వెల్లడించింది. "మా విలువలు అలాగే ఉన్నాయి. కానీ, ఇక నుంచి మేం కొత్త అవతార్‌లో అందుబాటులో ఉంటాం. కొత్త ప్రయాణానికి సిద్ధం కండి" అని సోషల్ మీడియాలో రాసుకొచ్చింది. అయితే, ఈ లోగోను భాజపా జెండా రంగు అయిన కాషాయంలోకి మార్చడంపై ప్రతిపక్షాలు పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తం చేస్తున్నాయి. "స్వయం ప్రతిపత్తి ఉన్న ప్రభుత్వ సంస్థలపై నియంత్రణ సాధించేందుకు భాజపా చేస్తున్న కుట్ర ఇది. జాతీయ ప్రసార సంస్థ విశ్వసనీయతను దెబ్బతీసే ప్రయత్నమే" అని కాంగ్రెస్ నేతలు దుయ్యబట్టారు. అటు దూరదర్శన్ మాతృక సంస్థ ప్రసారభారతి (డీడీ, ఆల్ ఇండియా రేడియో) మాజీ సీఈవో జవహర్ సిర్కార్ కూడా ఈ మార్పును తప్పుబట్టారు. "దూరదర్శన్ తన న్యూస్ లోగోను కాషాయంలోకి మార్చింది. ఈ నిర్ణయంతో ఇది ఇక 'ప్రసార భారతి' కాదు. 'ప్రచార భారతి' అనే భావన కలుగుతోంది" అని విమర్శించారు. అయితే దీనిపై ప్రసార భారతి ప్రస్తుత సీఈవో గౌరవ్ ద్వివేది స్పందిస్తూ లోగో మార్పును సమర్థించారు. దృశ్య సౌందర్యాన్ని మరింత పెంచేందుకే రంగును మార్చామని, దీనిపై విమర్శలు చేయడం దురదృష్టకరమని అన్నారు. 1959 సెప్టెంబరు 15న తొలిసారి దూరదర్శన్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఆ తర్వాత దీన్ని కేంద్ర సమాచార, ప్రసార శాఖ కిందకు తీసుకు రాగా.. జాతీయ బ్రాడ్‌కాస్టర్‌గా మారింది. అనంతరం డీడీ నెట్‌వర్క్ కింద అనేక ఛానళ్లను తీసుకొచ్చారు. ప్రస్తుతం దూరదర్శన్‌లో ఆరు జాతీయ, 17 ప్రాంతీయ ఛానల్స్ అందుబాటులో ఉన్నాయి. గతంలో పలుమార్లు దీని లోగో రంగులను మార్చారు. నీలం, పసుపు, ఎరుపు ఇలా పలు రంగుల్లో కన్పించినప్పటికీ.. గ్లోబ్ చుట్టూ రెండు రేకల డిజైన్ మాత్రం మారలేదు.

# కారు గ్యారేజీ లోనే ఉంది కారు స్పీడు లేదు

### గులాబీ జెండా ఎగిరింది లేదు - కాంగ్రెస్ అంటేనే గ్యారెంటీ



ఎల్కతుర్తి ఏప్రిల్ 20 (ప్రజామంటలు): ఎల్కతుర్తి మండల కేంద్రంలో జరిగినటువంటి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడలి వద్ద జరిగినటువంటి బి.ఆర్.ఎస్ రోడ్ షో కార్యక్రమంలో బోయిని పల్లి వినోద్ కుమార్ మాట్లాడినటువంటి మాటలలో కరీంనగర్ నేనే అభివృద్ధి చేశాను అనడం మాట్లాడడం విడ్డూరంగా హాస్యాస్పదంగా ఉందని గత ఐదు సంవత్సరాల నుండి రాష్ట్ర ప్రణాళిక చైర్మన్ గా ఉండి కరీంనగర్ పార్లమెంటుకు ఎన్నో నిధులు వచ్చే విధంగా కృషి చేసినారు ఐదు సంవత్సరాల కాలం పాటు ఎంపీగా ఉండి ఎన్ని నిధులు తెచ్చారు శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రవేశ పెట్టినటువంటి ఆరు గ్యారెంటీలను అధికారం చేపట్టిన 10 రోజుల వ్యవధిలోనే మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణంకు శ్రీకారం చుట్టాము వీటివలన మహిళలు హర్ష వ్యక్తం చేస్తున్నప్పటికీ ఆర్టీసీ పైన బురద చెల్లె ప్రయత్నం బిఆర్ఎస్ పార్టీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వము మహాలక్ష్మి స్కీం కింద ఒక వెయ్యి 125 కోట్ల రూపాయలను చెల్లించింది గృహ జ్యోతి కింద 200 యూనిట్లు ప్రతి కుటుంబానికి చెల్లిస్తున్న మాట నిలబెట్టుకొని ఇచ్చిన మాట ప్రకారం గా 200 కోట్ల రూపాయలను ప్రజల పక్షాన ప్రభుత్వం చెల్లించింది మూడో గ్యారెంటీగా రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద గత ప్రభుత్వంలో ఎన్నో ఆంక్షలున్నప్పటికీ పది లక్షల రూపాయలతో తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి ఉచిత వైద్యం ఇవ్వాలని సంకల్పంతో ప్రభుత్వం ఏర్పడిన కాడి నుంచి ఇప్పటివరకు 1089 కోట్ల రూపాయలు చెల్లించింది అదేవిధంగా వంట గ్యాస్ 500 రూపాయలకే చెల్లి ఇస్తామన్న మాటకు ప్రకారంగా ఎల్ పిజి గ్యాస్ వినియోగించుకున్న వినియోగదారులకు ఇప్పటివరకు 89 కోట్ల రూపాయలు చెల్లించింది ప్రభుత్వ ఉద్యోగులకు గత ప్రభుత్వంలో మూడు నాలుగు నెలల నుండి కూడా జీతాలు ఇవ్వకుండా నాన్నవస్తులు పెట్టింది కానీ కాంగ్రెస్ గవర్నమెంట్ ప్రభుత్వ ఉద్యోగులకు ఇప్పటివరకు 22,328 కోట్ల రూపాయలు చెల్లించింది.. ప్రభుత్వం ఏర్పడి ఐదు గ్యారెంటీలు అమలు చేస్తున్నప్పటికీ వాటిని చూసి జీర్ణించుకోలేక వర్షాలు లేక ఎండిపోతున్నటువంటి పొలాలలో ఫోటోలకు ఫోజులిచ్చి రైతులకు న్యాయం చేస్తా ఉన్నాం అనే విధంగా డబ్బా కొట్టుకోవడం కాకుండా గత ప్రభుత్వంలో కూడా ఎండి పొలాలకు ఇంత చెల్లించిందో వాటిపైన కూడా ప్రసంగిస్తే బాగుంటుంది బహిరంగ సభలలో లెక్కలతో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఉన్న ప్రభాకర్ గౌడ్ ఏం చేశారో బండి సంజయ్ ఏం చేశారో మీరు ఏం చేశారో బహిరంగ చర్చకు సిద్ధమంటే వాటికి స్పందన లేకుండా పొంతన లేని సమాధానాలు చెపుతూ ప్రజల నుంచి మల్ల ఓట్లు దండుకొని చూద్దామంటే ఓట్లు వేసే పరిస్థితిలో ప్రజలు లేరని అన్నారు.. అనంతరం పిసిసి మెంబర్ బొమ్మనపల్లి అశోక్ రెడ్డి మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ గౌడ్ విద్యార్థి నాయకుడిగా ఉండి తెలంగాణ ఉద్యమంలో పోరాడి కేంద్ర ప్రభుత్వంలో ఉన్నటువంటి సొంత కాంగ్రెస్ ప్రభుత్వం పై యుద్ధం చేసి పెప్పర్స్ స్ప్రే దాడి గురై తెలంగాణ సాధించుకున్న వ్యక్తి కాబట్టే హుస్నాబాద్ ప్రజలు గుండెల్లో పెట్టుకొని గెలిపించుకున్నారు.. కరీంనగర్ లో చల్లని రూపాయి హుస్నాబాద్ లో చెల్లుతుందని అంటే చెల్లి చూపించారు.. మరి బోయిన్ పల్లి స్వస్థలం హనుమకొండ కేవలం రాజకీయ లబ్ధి కోసం మాత్రమే కరీంనగర్ పార్లమెంటును వాడుకుంటున్నారు అభివృద్ధి చేయడంలో మాత్రము వెనుకంజలో ఉన్నారు అని మానుకొండూరు మాజీ శాసనసభ్యులు రసమయి బాలకిషన్ మాట్లాడినట్టు మాటలను ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకుని మాట్లాడాలని మొదటగా తాను ఎంత ఎత్తు ఉన్నాడో కొలుచుకున్న తర్వాతే పొన్నం ప్రభాకర్ గౌడ్ యొక్క ఎత్తును ప్రశ్నించాలని ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేసినప్పుడు రసమయి బాలకిషన్ మీ ఆస్తులు ఎంత ఎమ్మెల్యేగా రెండుసార్లు గెలిచిన తర్వాత ఆస్తులు ఎంత ?ఎక్కడి నుంచి సంపాదించారు ఇంత డబ్బు ఎక్కడి నుంచి వచ్చాయి ఫామ్ లు ఎక్కడివి మీకు ఇంత ఆస్తులు ప్రజల యొక్క అవసరాలు తీర్చాల్సింది పోయి ని యొక్క ఫామ్ హౌస్కే కు ఎస్ ఆర్ ఎస్ పి కాలువను తవ్వించుకొని స్వలాభం పొందుతున్న వ్యక్తి నువ్వు అలాంటి స్వలాభాల కోసము అక్రమ సంపాదన సంపాదించిన నువ్వు ఇంకోసారి రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను నోటికి వచ్చినట్లు మాట్లాడితే తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని మానకొండూరు ప్రజలు చీకొట్టిన కూడా మి బుద్ధి ఇంకా మారలేదని అన్నారు... మాట్లాడే ముందు ఒళ్ళు జాగ్రత్త పెట్టుకుని మాట్లాడాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సుకినే సంతాజి సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆనిల్ కుమార్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రత్నాకర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు హింగే శ్రీకాంత్ హుస్నాబాద్ నియోజకవర్గ సీనియర్ యూత్ నాయకులు అంబాల శ్రీకాంత్ (బక్కి) తదితరులు పాల్గొన్నారు.

### ఎల్కతుర్తి మండలంలో రాజకీయ నాయకుల పాలనలో జరగని అభివృద్ధి
### ఎలక్షన్ కోడ్ లో అధికారులు చేస్తున్నారు



ఎల్కతుర్తి ఏప్రిల్ 20 (ప్రజామంటలు): ఎల్కతుర్తి మండల గ్రామంలోని ఎన్నో రోజుల నుండి తాగునీరు కూడా నోచుకోలేదు కొన్ని వార్డు సభ్యులు గ్రామపంచాయతీ వద్దకు వచ్చి తెలియపరచగా గ్రామపంచాయతీ ఆధీనంలో గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామపంచాయతీ అధికారితో సహా ఉదయం 11 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఎండ వాన అనకుండా తక్కువల తక్కువ ఒక లక్ష రూపాయల పనిని పంచాయతీ సెక్రెటరీ తీవ్రంగా ఆలోచించి తనపై అధికారులకు తెలియపరచి వీరికి తాగునీరు అందడం లేదని తెలియపరచి వెంటనే జెసిబి తెప్పించి కందకాలు కొట్టించి పైపులు అని వేసి 24 గంటల్లో నీరు అందించడం జరిగినది కొన్ని రోజుల నుండి వెనుకబడిన పనిని అది త్వరగా చేసినందున గ్రామ ప్రజలు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఇందులో పాల్గొన్న వారు పంచాయత్ సెక్రెటరీ తిరుపతి కారోబార్ లక్ష్మణ్ గ్రామ సిబ్బందిని అభినందించారు.

### నూతన గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎన్నిక



హసన్ పర్తి ఏప్రిల్ 20 (ప్రజామంటలు): వర్ధన్నపేట నియోజకవర్గంలో 65డివిజన్ దేవన్నపేట గ్రామంలో ఈ రోజు నూతనంగా కమిటి వేయడం జరిగింది దీనికి విచ్చేసి ఇంచార్జిగా వికలాంగుల చైర్మన్ వాసుదేవరెడ్డి మరియు 65డివిజన్ కార్పొరేటర్ దివ్యారాణి రాజునాయక్, మాజీ మార్కెట్ చేర్మన్ బండి రజిని కుమార్, గ్రామ సీనియర్ నాయకులు చుంచు విజేందర్, చుంచు రవి, సూరం వాసుదేవ రెడ్డి, పోలపెల్లి రాజు, శ్రీపతి సాంబయ్య, సూరం.రాజు, చుంచు. సుంధర్, పంజాల భూపాల్ గారు అలాగే ముఖ్య కార్యకర్తలు అందరి ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షులుగా మేకల. సుధన్ గారిని మరియు యూత్ అధ్యక్షులుగా సూరం మనోహర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకొని వారికి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.

### పార్లమెంట్ ఎన్నికల ప్రచారం

గొల్లపల్లి ఏప్రిల్ 20 (ప్రజామంటలు): గొల్లపల్లి మండలం శ్రీరాముల పల్లె, రాపల్లి, వెనుగుమట్ల, బొంకూర్ లోత్తునూర్ గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి పెద్దపల్లి పార్లమెంటరీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్. ఈ కార్యక్రమంలో కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాల పునాదులపై గెలిచింది. అమలు హామీలను ప్రచారం చేసి ప్రజలను మోసం చేసింది. కెసిఆర్ రైతుల కోసం రైతు బంధు 7500 కోట్ల నవంబర్ 27 తేదీ వెయ్యమని చెప్పాడు. కాని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిల్లీ కి వెల్లి ఆపించింద్రు. ఈ 7500 కోట్ల ఎటుపోయినై ముఖ్యమంత్రి కాంట్రాక్టులు పెంచాడు. ఇప్పుడు ఆగస్టు 15 కు వేస్తా అంటున్నారు. ప్రజలే చెప్పాలి వేస్తారో వేయరో ఇప్పుడు తీసుకుంటే 2 వేలు, కాంగ్రెస్ పార్టీ గెలిస్తే 4 వేల ఫించన్ వస్తుంది. అని ప్రజలను వంచన చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేస్తే కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలను ఓప్పుకున్నట్లే అవుతుంది. తెలంగాణ అస్తిత్వ బాగుండాలి అంటే మాజీ ముఖ్యమంత్రి తెలంగాణ ఉద్యమ కారుడు కెసిఆర్ ఉండాలి. సారి నాకు ఎంపీ అభ్యర్థి గా అవకాశం వచ్చింది.. ఈ సారి ఓటు వేయాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ నుండి 100 కంపెనీలు, వేల కోట్ల తో ఓ దనవంతుడు అభ్యర్థి గా వస్తున్నాడు. వాళ్ళను గెలిస్తే ప్రజల మధ్య ఉండరు.. హైదరాబాద్ లోని కార్పోరేట్ సంస్థల మధ్య లో ఉంటారు.కాని కొప్పుల ఈశ్వర్ స్థానికుడు. మీకు అందుబాటులో ఉండే నాయకున్నిఒక్క ఫోన్ కాల్ తో స్పందించే మనిషిని. అనంతరం కొప్పుల ఈశ్వర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు మాజీ సర్పంచులు ఎంపిటీసీలు, నాయకులు, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు





సికింద్రాబాద్ ఏప్రిల్ 20 (ప్రజామంటలు): భోలక్ పూర్ లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో శనివారం యూకేజీ, 5వ తరగతి స్టూడెంట్ల గ్రాడ్యుయేషన్ సెలబ్రేషన్స్ కన్నుల పండువగా జరిగాయి. స్కూల్ లోని యూకేజీ స్టూడెంట్లను ఒకటవ క్లాస్ కు, 5వ క్లాస్ స్టూడెంట్స్ ను 6వ తరగతికి ప్రమోట్ చేస్తూ, వారికి సర్టిఫికెట్స్, మెడల్స్ ను ప్రధానం చేశారు. ఈసందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ మంచాల శ్రీనివాసులు మాట్లాడుతూ..చిన్నారుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, అంకిత భావం లక్షణాలు పెరగడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడుతాయన్నారు. చిన్నారులు ఈసందర్భంగా ప్రదర్శించిన కల్చరల్ ప్రొగ్రామ్స్ అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ జోనల్ ఇంచార్జీ బుచ్చిరెడ్డి, టీచర్లు, స్టూడెంట్స్ , పేరేంట్స్ పాల్గొన్నారు.

### టెట్ పై యన్ సి టి ఈ చైర్ పర్సన్ తో చర్చించిన తపస్



జగిత్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజామంటలు): ఏప్రిల్ 20న ఎన్ సి టి ఈ చైర్ పర్సన్ ప్రొఫెసర్ యోగేష్ సింగ్ ని, ఎన్ సి టి ఈ అండర్ సెక్రెటరీ ఎన్ సి టి ఈ అఫీషియల్స్ ను కల్సి తెలంగాణ రాష్ట్ర పరిధిలోని ఉపాధ్యాయుల పదోన్నతులకు అడ్డంకిగా ఉన్న టెట్ కు మినహాయింపును కోరడమైనది. వారితో చర్చించిన కీలక అంశాలపై వివరణలు ఏవిదంగా ఉన్నాయి యన్ సి టి ఈ నిబంధనల ప్రకారం లెవల్ అనగా కేడర్ మార్పు కాదు. ప్రైమరి నుండి హైస్కూల్, కు మారడమే లెవెల్. యస్ ఏ , నుండి జి యచ్ ఎం ప్రమోషన్ హైస్కూల్ స్థాయి లెవెల్ లోబడి ఉన్నందున లెవెల్ మార్పుగా పరిగణించబడదు. 6,7,8 తరగతులు భోదిస్తున్న యల్ పి లకు కూడా లెవెల్ మార్పు లేదు. కావున వారికి కూడా టెట్ అవసరం లేదు. పి యస్ లలో భోదిస్తున్న యల్ యఫ్ యల్ లకు ప్రమోషన్ పొందాలంటే టెట్ అవసరం లేదు. పి యస్ (1–5తరగతుల )నుండి హైస్కూల్ కు యస్ ఏ ప్రమోషన్స్ కు వెళ్లానుకునే యస్ జి టి లకు మాత్రం పేపర్ 2 టెట్ అవసరం. ఇన్ సర్వీస్ లో ఉన్న యస్ జి టి ఉపాధ్యాయులు యస్ ఏ ప్రమోషన్ కోసం టెట్ రాయాలి అలాంటి వారికి రాష్ట్ర ప్రభుత్వము అర్హత పాస్ పర్సెంటెజ్ కుదించవచ్చు.ప్రత్యేకంగా టెట్ ను నిర్వహించవచ్చు.సబ్జెక్ట్ బట్టి సిలబస్ ను నిర్ణహించుకోవచ్చు.ఈ విషయాలపై యన్ సి టి ఈ నిబంధనలకు సడలింపు ఇచ్చుకునే సౌలభ్యం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని యన్ సి టి ఈ అధికారులు తెలియజేశారు. యన్ సి టి ఈ అధికారులను ఢిల్లీలో కల్సిన వారిలో తపస్ రాష్ట్ర అధ్యక్షులు హన్మంతరావు, ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్, సహాధ్యక్షులు అయిలినేని నరేందర్ రావు, అదనపు ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య, ఉపాధ్యక్షులు వొడ్నాల రాజశేఖర్, ఎస్ వెంకటరెడ్డి లు ఉన్నారు.

### అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి



గొల్లపల్లి ఏప్రిల్ 20 (ప్రజామంటలు): గొల్లపల్లి మండలం రాఘవపట్నంలోని శ్రీ గుండు ఆంజనేయస్వామి సన్నిధిలో విప్,ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలసి పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ ప్రత్యేక పూజలు చేసి శనివారం ముడుపు కట్టారు. అలాగే శ్రీ గుండు ఆంజనేయ స్వామి ఆలయంలో దాదాపు 100 మంది హనుమాన్ దీక్ష తీసుకోగా వారికి విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గుండు ఆంజనేయ స్వామి ఆలయంలో భిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పలు హామీలు అమలు చేసిందని పేర్కొన్నారు. గుండు ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఉండాలని కోరారు. పెదపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోలేదని, ప్రాజెక్టు ల పేరుతో అవినీతికి పాల్పడిందని విమర్శించారు. ఉద్యోగ కల్పనకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కునిశాంత్ రెడ్డి ,మాజీ సర్పంచులు ఉప సర్పంచులు నాయకులు భీమ సంతోష్, అరవిందు ప్రవీణ్, సురేందర్ రంగు శ్రీనివాస్ గౌడ్, రమేష్ రెడ్డి, కాశ గంగాధర్, రాజేశ్వర్, మహేష్, మండల నాయకులు, యువకులు, హనుమాన్, దీక్షపరులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడుగా జంగం పూర్ణచంద్రర్




భీమదేవరపల్లి ఏప్రిల్ 20 (ప్రజామంటలు): భీమదేవరపల్లి మండల గ్రామ పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గాన్ని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎన్నుకున్నారు. ఎంపీడీవో నాగంపల్లి వీరేశం నేతృత్వంలో జరిగిన ఎన్నికల్లో మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడిగా జంగం పూర్ణచందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాగా పూర్ణచందర్ ముల్కనూర్ గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్నారు. ఉపాధ్యక్షులుగా సదానందం, ప్రధాన కార్యదర్శిగా బి.సురేందర్ లను ఎన్నుకున్నారు. కోశాధికారిగా ఎస్. సరిత, గౌరవ అధ్యక్షుడిగా బి వెంకటేష్, ప్రచార కార్యదర్శిగా పి అనంతరెడ్డి, సహ కార్యదర్శిగా పి. రాజేంద్రప్రసాద్ లతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షుడు జంగం పూర్ణచందర్ తెలిపారు. నూతన కార్యవర్గ సభ్యులను గుడికందుల మధు, ఎంపీడీవో, ప్రజా ప్రతినిధులు అభినందించారు.

### విశ్వహిందూ పరిషత్ బజరంగదళ్ ఆధ్వర్యంలో
### జిల్లా కేంద్రంలో హనుమాన్ శోభాయాత్ర..




జగిత్యాల ఏప్రిల్ 20 ( ప్రజా మంటలు ) జిల్లా కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి 7 గంటలకు ఘనంగా హనుమాన్ శోభాయాత్ర. ఈ సందర్భంగా హనుమాన్ శోభాయాత్ర మడేలేశ్వర స్వామి ఆలయం వద్ద నుంచి శోభాయాత్రను జెండా ఊపి ప్రారంభించిన విశ్వహిందూ పరిషత్ నాయకులు, ఈ శోభాయాత్ర పట్టణ వీధుల గుండా భక్తిశ్రద్ధలతో హనుమాన్ దీక్ష పరులు భక్తి పాటలతో ఆడుతూ పట్టణంలోని మంచి నీల్లు బావి, టవర్ సర్కిల్, తాసిల్ చేరుస్తా, జంబిగదే వరకు శోభాయాత్ర కొనసాగింది ఈ కార్యక్రమంలో బిజెపి కాంగ్రెస్ టిఆర్ఎస్ పట్టణ ప్రముఖులు హనుమాన్ దీక్ష పరులు పాల్గొన్నారు.

## త్వరలో అర్హులందరికీ రేషన్ కార్డులు
## - మంత్రి పొన్నం

హైదరాబాద్ (ప్రజా మంటలు): తెలంగాణలో కొత్త రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న వారికి మంత్రి పొన్నం ప్రభాకర్ గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో నూతన రేషన్ కార్డుల పంపిణీకి సంబంధించి ముఖ్యమైన ప్రకటన చేశారు. ఆ దిశగా కార్యాచరణ జరుగుతున్నట్లు తెలిపారు. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం.తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం లక్షల కుటుంబాలు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీలను పొందడానికి తెల్ల రేషన్ కార్డే ప్రామాణికం కావడంతో.. జనం దృష్టంతా కొత్త రేషన్ కార్డుల జారీపై పడింది. అలాంటి వారికి మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక అప్డేట్ ఇచ్చారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఎన్నికలకు ముందు ప్రకటించిన హామీల అమలు దిశగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా.. ఇప్పటికే కొన్ని పథకాలను అమలులోకి తెచ్చిన రాష్ట్ర ప్రభుత్వం.. లోక్ సభ ఎన్నికల కోడ్ ముగిశాక మరికొన్ని హామీలను అమలు చేసే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే.. కొత్త రేషన్ కార్డుల పంపిణీపై ఇచ్చిన హామీపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు.ఏం ప్రకటన చేశారంటే.. నూతన రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న వారికి మంత్రి పొన్నం చేసిన ఈ ప్రకటన శుభవార్తే అని చెప్పుకోవచ్చు. అతి త్వరలో కొత్త రేషన్ కార్డులు రాబోతున్నాయంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. లోక్?సభ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే.. కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. ఇప్పటికే.. సీఎం రేవంత్?రెడ్డి కూడా కొత్తగా ఇచ్చే రేషన్ కార్డులకు సంబంధించి మార్గదర్శకాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం గతేడాది డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రజాపాలన కార్యక్రమం చేపట్టి వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు గానూ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించిన విషయం తెలిసిందే. మరోవైపు రేషన్ కార్డులు కలిగి ఉన్న వారికే సంక్షేమ పథకాలన్నింటినీ అమలు చేస్తామని ప్రభుత్వం పేర్కొంది. ఈ క్రమంలో రేషన్ కార్డు లేని వారంతా కొత్త కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ ప్రజాపాలన కార్యక్రమం ద్వారా దాదాపు 20 లక్షల మంది కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం.అయితే.. ఈ అప్లికేషన్స్ అన్నింటినీ మొదట స్క్రూటినీ చేసి.. ఆ తర్వాత ఫిజికల్ వెరిఫికేషన్ చేపట్టబోతున్నారని సమాచారం. ఈ వెరిఫికేషన్?లో అర్హులుగా తేలిన వారికి మాత్రమే కొత్త రేషన్ కార్డ్స్ జారీ చేయనున్నట్లు తెలుస్తోంది. జిల్లా కలెక్టర్, రెవెన్యూ సిబ్బంది పర్యవేక్షణలో ఈ ఫిల్టరింగ్ జరుగుతుందని సమాచారం. ఈ క్రమంలో.. మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన ప్రకటనతో రేషన్ కార్డు అంశం మళ్లీ తెరపైకి వచ్చింది.

# మూసీ నదిని పర్యాటక' ఆర్థిక 'ఉపాధి కేంద్రంగా అభివృద్ధి చేయాలి

హైదరాబాద్ నగరం మధ్యలోంచి వెళ్ళే మూసీనది సుందరీకరణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కన్సల్టెంట్ల నుండి బిడ్లను సైతం ఆహ్వానిస్తుంది. మూసీ సుందరీకరణ నగర అభివృద్ధికి దోహదప డుతుందని సామాజిక ' ఆర్థిక వేత్తలు విశ్వసిస్తున్నారు. ఇందుకోసం మూసీ నది కారిడార్ వెంట రోడ్ కమ్ మెట్రో రైల్ నిర్మించాలని ప్రభుత్వ నిర్ణయించింది.దీని వల్ల ఈ ప్రాంత ప్రజలకు ప్రజా రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి.

**మూసీ నదీ పునర్జీవనం**

మూసీ నది పరీ వాహక ప్రాంత అభివృద్ధికి తాజా గాతెలంగాణ నూతన ప్రభుత్వం అడుగులు వేయడం వల్ల మూసీ నది పునరుజ్జీవన ప్రక్రియ ఊపందుకుంది. మూసీ పరిసరాలను లండన్ థేమ్స్ రివర్ ఫ్రంట్ తరహా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు సంకల్పించడం అభినంద నీయం.మూసీనది అభివృద్ధి సహజవనరుల 'మానవ వనరుల వికాసానికి దోహదపడే చర్యగా అభివర్ణించ వచ్చు.

మూసీ నది పునర్జీవన ప్రక్రియలో ప్రభుత్వ ' పెట్టుబడులను ఆకర్షిం చేందుకు ప్రభుత్వం మూసీ అభివృద్ధి పాలనానిర్వహణకు స్వతంత్ర ప్రతిపత్తితో ప్రత్యేక పాలనా విభాగాన్ని ఏర్పాటు చేయాలి. ఆదునిక డిజిటల్ సాంకేతికత బిసుందరీకరణలో ప్రజా భాగస్వామ్యంతో మూసీ సుందరీకరణ జరగాలి. ఆదునిక డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి మూసీ నది సహజత్వాన్ని రక్షించాలి. మూసీ వెంబడి ప్రకృతి పర్యావరణ రక్షణ ఉద్యాన వనాలు 'ఆహ్లాదాన్ని ఇచ్చే పార్కులు పిల్లలకు ప్రత్యేకంగా జల క్రీడలు' ఆట ప్రదేశాలు' పౌరులకు రిక్రియేషన్ కేంద్రాలు 'వాకింగ్ జాగింగ్' సైక్లింగ్' ట్రాక్స్ ' బోటింగ్ సౌకర్యం మెట్రోలో 25 కిలోమీటర్ల వరకు భూమార్గం నిర్మాణం 'ఆహ్లాదాన్ని వినోదాన్ని అందించే కేంద్రాలను 9 వేలకోట్ల రూ"ల అంచనాతో పనులు చేపట్టనుంది.

మూసీ పరిసర ప్రాంతాల్లో వ్యాపార 'వాణిజ్య కేంద్రాలుఏర్పడుతాయి. ప్రత్యక్ష' పరోక్ష 'ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయి.యువత పనుల్లో నిమగ్నం కావడం వల్ల హింసాత్మక కార్యక్రమాలు తగ్గుతాయి. శాంతి యుత వాతవరణం నెలకొంటుంది. షాపింగ్ మాల్స్' హెూటల్స్ రెస్టారెంట్స్ 'వ్యాపార' వాణిజ్య కేంద్రాలు ఏర్పడతాయి. ఉద్యమిత్వ నైపుణ్యాలు మెరుగు పడతాయి. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు పారిశ్రామిక అభివృద్ధికి పాటుపడం వల్ల నిరు ద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయి.



**పర్యాటకం ప్రయాణం - మూసీ చారిత్రిక సాంస్కృతిక ప్రదేశాలు**

మూసి వెంట రహదారిని అభివృద్ధి పరచడం.మెట్రోతో పాటు నదీ గర్భంలో ఎల్లవేళలా నీరు ఉండేలా చేసి బోట్ ప్రయాణాన్ని నగరవాసులకు అందుబాటు లోకి తీసుకురావాలనే ప్రణాళికల రూపకల్పన జరగడం శుభ సూచకం. కృష్ణ' గోదావరి జలాలను జంట జలాశయాలకు తరలించి అక్కడి నుంచి మూసీ లోకి నీటిని వదిలి శుభ్రం చేస్తారు. పర్యాటక.బోటింగ్ తో పాటు రావణాను ప్రోత్సాహిస్తారు.ఒక ఒడ్డు నుంచి మరో ఒడ్డుకు బోటులో రాకపోకలు సాగించవచ్చు.

మూసీ వెంబడి మూసీకి ఆనుకొని ఉన్న చారిత్రిక ప్రదేశాలను చార్మినార్' తారామతి' బారదారి మొన్నగు చారిత్రిక సాంస్కృతిక వారసత్వ ప్రదేశాలను కలుపుతూ పర్యటక వలయాన్ని రూపొందిస్తే పర్యాటకులను ఆకర్షించే అవకాశం వుంటుంది. అక్రమ నిర్మాణాలతో కుంచించుకు పోయి మూసీ మురుగు కాలువగా మారింది.
మూసిలో పడేసే వ్యర్థాలతో అధిక శాతం విషపూరిత రసాయనాలు వుండడం వల్ల వీటిని శుద్ధి చేయడం పెద్ద సవాల్ గా పరిణమించింది. కాల కుట విషంలా మారిన మూసీ నదిని సమూలంగా ప్రక్షాళన చేయాలి. విషపూరిత పారిశ్రామిక వ్యర్థాలు కలపకుండా కఠిన చట్టాలు అమలు చేయాలి. అధునాతన "సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్స్" ఏర్పాటు చేయాలి. అభివృధి చెందిన దేశాలు వాడుతున్న పరిజ్ఞానాన్ని పరిశీలించాలి.
మూసీ నది కాలుష్యంతో జల జీవాలు అంతరించి పోయాయి. పశు సంపద క్రమేపీ కనుమరు గవుతుంది .మూసి నది నీళ్లు తాగిన పశువులకు సూడి నిలువక వట్టి పోతున్నాయి. పశువులను సాకలేక పాడి రైతులు దళారులకు తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. దోమలకు ఆలవాలం దెబ్బతింటున్న ప్రజారోగ్యం. మూసీ దోమలకు నిలయంగా మారి కాలుష్యం పెరిగి ప్రజా రోగ్యం దెబ్బతింటుంది. బిల్డింగ్ నిర్మాణాల వ్యర్థ పదార్థాలను మూసీలో వదలడం వల్ల నీరు ప్రవహించకుండ అడ్డుకుంటుంది.
రాజకీయాలకు అతీతంగా మూసీ నది అభివృద్ధి
రాజకీయాలకు అతీతంగా మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. ఆక్రమణలు తొలిగించి సహజ ప్రవాహ మార్గాన్ని పునరు ద్ధరించాలి. మూసీ అభివృద్ధిలో బాగంగా మూసీ నదికి ఆనుకొని ఉన్న చారిత్రిక ప్రదేశాలను దేవాలయాలు దెబ్బతినకుండా చూడాలి. మూసీ నదిలోకి మురుగు నీరు రాకుండా ప్రత్యేక కాలువ నిర్మాణం జరగాలి. శు ద్ధ జలం పారే విధంగా నిర్మాణాలు చేపట్టాలి. మూసీ ఎగువ ప్రాంతాల నుండి మంచి నీరు మూసిలోకి వచ్చేట్లు అనుసంధాన ప్రాజెక్టుపై దృష్టి పెట్టాలి. మూసీ అభివృద్ధిలో వృక్ష జాతులు 'జీవ వైవిధ్యానికి నష్టం కలుగ కుండ ప్రాజెక్టులు రూపొందించాలి.ఆరోగ్యానికి హాని కలిగించే విష రసాయ నాలు తగ్గించాలి. ప్రభుత్వం మూసీ ప్రక్షాళనకు యుద్ధ ప్రాతిపదికన నడుం బిగిస్తేనే రాబోయే తరాలకు మేలు చేసిన వారమౌతాం.
మూసీ నదీ పరివాహక ప్రాంతంలో నివాసం వుండే నివాసితులు ' అసోసియేషన్స్ ను మూసీ ప్రక్షాళనలో భాగస్వాములను చేయాలి. ప్రభుత్వం సమగ్ర పట్టణ ప్రణాళికల రూపకల్పనతో మూసీనదిని ప్రజలకు మంచి నీటిని అందించే నదిగా తీర్చిదిద్దాలి.



-నేదునూరి కనకయ్య
రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ
ఎకానమిక్ ఫోరం,.




## కథల రచయితలకు ఆహ్వానం

గత రెండున్నార సంవత్సరాలుగా "ప్రజా మంటలు" జాతీయ దినపత్రికలో ప్రతిరోజూ ఒక పిల్లల కథను ప్రచురిస్తున్నవిషయం తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్రాలలోని పేరున్న రచయితలతో పాటుగా, కొత్త రచయితలు, విద్యార్థులు కూడా తమ కథలను పంపుతున్నారు. ఒక రచన ప్రచురించడానికి కనీసం 20-30 రోజులు పడుతుందని గ్రహించండి. ప్రచురణ విషయంలో ఉత్తరప్రత్యుత్తరాలకు తావు లేదు. మీ రచనలను నెట్ బ్రౌజింగ్ చేసుకొని www.prajamantalu.com లో ప్రతి రోజు చదువుకోండి. మీరు కూడా మీ కథలను హామీ పత్రంతో, ఈమెయిల్ కు పంపండి.
mantalukathalu@gmail.com

## ఎగతాళి



అనగనగా ఒక ఊరిలో రాజు అనే పిల్లవాడు ఉండేవాడు. రాజు రోజూ బడికి పోయి చక్కగా చదువుకొనేవాడు.తరగతిలో అన్నింటా ముందుండేవాడు. ఉపాధ్యాయుల ప్రశంసలు పొందేవాడు. కానీ రాజుకు ఒక చెడు అలవాటు ఉండేది. అన్నింట్లో నేనే ప్రధముడిని అనే గర్వంతో అన్నింటా మీరు వెనుకబడి పోతున్నారు అని ప్రతి రోజూ తోటి విద్యార్థులను ఎగతాళి చేసేవాడు. ఒక రోజువిద్యార్థులు అంతా కలిసి రాజు ప్రతి రోజు మమ్మల్ని ఎగతాళి చేస్తున్నాడు అని ప్రధానోపాధ్యాయునికి ఫిర్యాదు చేశారు.రాజును పిలిచి మందలించారు.

కానీ రాజు ప్రవర్తన లో మార్పు రాలేదు.సరికదా ప్రతీకారంతో ఇంకా ఎక్కువ ఎగతాళి చేయడం చేసేవాడు.ఫలితంగా చదువుమీద దృష్టి పెట్టక తరగతి లో వెనుకబడి పోయాడు.

పిల్లల దినోత్సవం సందర్భంగా రకరకాల పోటీలు బడిలో నిర్వహించారు. ఆ పోటీలన్నింటిలోనూ రాజుకు ఒక్క బహుమతి కూడా రాలేదు.పిల్లలందరూ రాజును ఎగతాళి చేసారు.

రాజు ఇంటికి వెళ్లి ఏడుస్తూ కూర్చున్నాడు.ఎందుకు ఏడుస్తున్నావు అని రాజును అమ్మ అడిగింది.ఈ రోజు నాకు ఏ బహుమతులు రాలేదమ్మా.ప్రతి సంవత్సరం నాకే బహుమతులు వచ్చేవి. ఈ సారి నాకు రాలేదని అందరూ నన్ను ఎగతాళి చేశారు. నాకు చాలా బాధ అనిపించింది అని ఏడుస్తూ చెప్పాడు.

నువ్వు అందరినీ ఎగతాళి చేసేవాడివి. నీ ప్రవర్తన మార్చుకోవాలని నేను ఎన్ని సార్లు చెప్పినా నా మాటను పెడచెవిన పెట్టావు.

నీవు బాధ పడినట్లు వారు కూడా బాధ పడి నాకు చాలాసార్లు చెప్పారు.

ఇప్పుడు తెలిసిందా మన చర్యలు ఎదుటి వారి మనసును ఎంత బాధిస్తాయో.

రాజు అప్పటినుంచి ఎవరినీ బాధ పెట్టడం మాని అందరితో స్నేహంగా వుండేవాడు.

మోరు దివ్యశ్రీ
5వ తరగతి , కైకలూరు మండలం
ఏలూరు జిల్లా .
99489 33822

## మార్పు రావాలి!

ఎండ మండుతోంది
చుట్టూ వేడి గాలులు
ఆక్రమించుకుంటున్నాయి!
ఒక్క చుక్క నీటి కోసం
గొంతు ఎత్తి అరిచిన
కానరాని నీటి జాడ!
తాగునీటి కోసం
కొన్ని మైళ్ళు నడిచే పరిస్థితి
నిత్య కృత్యమైంది!
పరిసరాలంతా
పచ్చదనం అంటే ఏమిటో
మర్చిపోయినట్టున్నాయి!
మన చుట్టూ ఎత్తుకెత్తు
పెరిగిపోయిన ఆధునిక అడవిలో
చిక్కుకు పోవడం వల్లే
ఈ విపరీతమైన వేడి !
భూగర్భ జలాలు
కొన్ని కిలోమీటర్ల మేర భూమి లోపలికి
పోయి పైకి రావడానికి ఆపసోపాలు పడుతూ..
రానని మారం చేస్తున్నాయి!
రాజకీయ నాయకులకు
ఎన్నికలప్పుడు గుర్తొచ్చే సమస్యలు
ప్రజలు ఆ సమస్యల్లో నలిగిపోతున్నప్పుడు
వారి బాధలు పట్టనే పట్టవు!
అయినా ఎవర్నో అని ఏమి లాభం?
మనకు ఉండాలి బుద్ధి
చుట్టూ మొక్కల్ని పెంచకుండా ఉన్న
మొక్కల్ని తుంచడంతో
భూమాత బగ్గు మంటోంది
భానుడి భగభగ లకు
హద్దే లేకుండా పోతోంది!
ఇప్పటికైనా...
పచ్చదనాన్ని ప్రేమించు
పచ్చదనాన్ని పెంచు
జీవించు జీవించనివ్వు!!



ఏడుకొండలు
కళ్ళేపల్లి
మచిలీపట్నం,
9490832338

# అసమాన మేధావి.. శకుంతలా దేవి

## ఏప్రిల్ 21..
## శకుంతలా దేవి వర్ధంతి



ఆమె అంక గణితంలో నిపుణురాలు. గణితావధాని. చాలా వేగంగా గణనలు చేయగల సామర్థ్యం కలిగిన ఆమెను "మానవ కంప్యూటర్" అని పిలుస్తారు. గణిత మాంత్రికురాలిగా సుప్రసిద్ధులు. శతాబ్దంలో ఆమెకు ఏదైనా తేదీ ఇస్తే, అది వారంలో ఏ రోజు పడిపోయిందో చెప్పగలిగిన అసాధారణ ప్రజ్ఞాశాలి. మైండ్ డైనమిక్స్' అని పిలిచే భావనను అభివృద్ధి చేసిన మేధావి. ఆమెనే మానవ నిర్మిత కంప్యూటర్ కన్న గొప్ప గణకురాలిగా ప్రపంచ వ్యాప్త గుర్తింపు పొందిన గణిత శాస్త్ర వేత్త శకుంతలా దేవి.

శకుంతలా దేవిని (నవంబరు 4, 1929 %-%ఏప్రిల్ 21, 2013 ) మానవ గణన యంత్రము అని పిలుస్తారు. ఆమె ప్రపంచ వ్యాప్తంగా అనేక గణితావధానములు నిర్వహించి గణన యంత్రము కంటే వేగంగా పలు సమస్యలను పరిష్కరించారు. ప్రపంచంలో అతి వేగంగా గణనలు చేయుటలో గిన్నిస్ వరల్డ్ రికార్డును స్వంతం చేసుకున్నారు.

బెంగళూరులోని బ్రాహ్మణ పూజారుల ప్రసిద్ధ కుటుంబంలో జన్మించిన శకుంతల దేవి తన తాత నుండి గణితంలో ప్రారంభ పాఠాలు పొందారు. ఐదు సంవత్సరాల వయస్సులో ఆమె చైల్డ్ ప్రాడిజీగా మరియు సంక్లిష్ట మానసిక అంక గణితంలో నిపుణురాలిగా గుర్తించబడింది. ఆ చిన్న వయస్సులో, ఆమె క్యూబ్ మూలాలను లెక్కించటం వంటి గణిత సమస్యలను పరిష్కరించడంలో నిపుణురాలు అయ్యింది. ఒక సంవత్సరం తరువాత మైసూర్ విశ్వ విద్యాలయంలోని విద్యార్థులు, ప్రొఫెసర్ల పెద్ద సమావేశానికి వెళ్ళి ఆమె తన ప్రతిభను ప్రదర్శించింది. ఎనిమిదేళ్ల వయసులో అన్నామలై విశ్వ విద్యాలయంలో ఆమె ప్రదర్శనతో శకుంతలాదేవిని బాలమేధావిగా గుర్తించారు.

శకుంతలాదేవి 1960లో కోల్ కతాకు చెందిన ఐఏఎస్ పరితోష్ బెనర్జీని వివాహం చేసుకున్నారు. బెనర్జీ స్వలింగ సంపర్కం గురించి వెల్లడి కావడంతో ఆ వివాహం త్వరలోనే విడిపోయింది. అయితే ఈ ఘటన శకుంతల దేవికి, ఉత్ప్రేరకంగా పనిచేసింది, ఆమె మానవత్వం గురించి లోతుగా పరిశోధించడానికి సహాయపడింది.1977 లో ది వరల్డ్ ఆఫ్ హెూమోసెక్సువల్స్ అనే పుస్తకాన్ని రాయడానికి ఆమెను దారితీసింది. అమె రాసిన పుస్తకంలో స్వలింగ సంపర్కం అనైతికం అనే విషయాన్ని ఆమె సవాలు చేసింది. శకుంతలాదేవి తన సామర్థ్యాలను, తన సామర్థ్యాలను ఉపయోగించు కుంటూ, తన జీవితాన్ని అన్వేషించి, మానవత్వాన్ని చాటుకునే తపనతో, తన జీవితాన్ని గురించి ప్రసంగాలలో చెబుతూ ఉండేవారు. ఆమె ఎన్నో రచనకు చేశారు. మానవ మనస్సు కంప్యూటర్ కంటే సాటిలేని సామర్థ్యాలను కలిగి ఉందని, మానవ మనస్సును కంప్యూటర్లతో పోల్చడం సముచితం కాదని ఆమె అభిప్రాయ పడ్డారు.

శకుంతలా దేవి తమ గణిత ప్రతిభను ప్రదర్శిస్తూ ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో పర్యటించారు. ఆమె తన తండ్రితో కలిసి 1944 లో లండన్‌కు వెళ్లారు. ఆమె 1950 లో ఐరోపా పర్యటన 1976లో న్యూయార్క్ నగరంలో ప్రదర్శనలు ఇచ్చారు.1988 లో, బర్కిలీలోని కాలిఫోర్నియా విశ్వ విద్యాలయంలో విద్యా మనస్తత్వ శాస్త్రం ప్రొఫెసర్ ఆర్థర్ జెన్సన్ వద్ద అధ్యయనం చేయటానికి ఆమె వెళ్లారు. ఆర్థర్ జెన్సెన్ స్వయంగా శకుంతలా దేవి గణిత ప్రతిభను పరిశీలించి అవాక్కయ్యారు. 1977లో అమెరికాలో ఓసారి ఒక కంప్యూటర్ తో శకుంతలా దేవికి పోటీ పెట్టారు. 188132517 అనే సంఖ్యకు మూడో వర్గం కనుక్కోవడంలో పోటీ పెట్టగా, ఆమె కంప్యూటర్ ను ఓడించారు.
1980 జూన్ నెలలో 13 అంకెలున్న రెండు సంఖ్యలు తీసుకున్నారు. 76,86,36,97,74,870 అనే సంఖ్యతో 24,65,09,97,45,779 అనే సంఖ్యను హెచ్చవేస్తే ఎంత వస్తుందని లండన్ ఇంపీరియల్ కాలేజిలోని కంప్యూటర్ విభాగంలోని ఓ సూపర్ కంప్యూటర్ శకుంతలా దేవిని ప్రశ్నించింది. దానికిఅయితే ఆమె కేవలం 28 సెకన్లలో... 18,947, 668, 177, 995, 426, 462, 773,730...సమాధానం ఇచ్చారు. ఆలా గిన్నీస్ బుక్ రికార్డ్ ఆమె సొంతం అయింది. ఆమె గత శతాబ్ద కాలంలో ఏ తేదీ చెప్పినా అది ఏ వారం అవుతుందో క్షణంలో ఆమె చెప్పేవారు. దేవి 1969 లో ఫిలిప్పీన్స్ విశ్వవిద్యాలయం విశిష్ట మహిళల పురస్కారాన్ని గెలుచుకుంది. ఆమె 1988 లో వాషింగ్టన్ డిసిలో రామానుజన్ మ్యాథమెటికల్ జీనియస్ అవార్డుతో సత్కరించింది. తమ 83వ ఏట 2013 ఏప్రిల్ 21న ఆమె బెంగళూరులోని ఓ ఆస్పత్రిలో కన్ను మూశారు.

ప్రపంచంలో మేధావులుగా గుర్తించ బడిన ఆర్యభట్ట, వరాహ మిహిర కాలం నుండి అంకగణిత ప్రాధాన్యత ఉన్నప్పటికీ, ఇటీవలి సంవత్సరాలలో విద్యార్థులలో గణిత ఫోబియా అధికం అవుతుంది. ఉన్నత చదువుల కోసం గణితాన్ని ఎంచుకునే విద్యార్థుల సంఖ్య తగ్గుతున్నది. భారతదేశంలో సుమారు 1.3 మిలియన్ల పాఠశాలలు, 800 విశ్వవిద్యాలయాలను కలిగి ఉన్నా, గణిత ఉపాధ్యాయుల సంఖ్య నానాటికీ దిగదుడుపే అవుతున్నది. దేశంలో ఇంజనీరింగ్, ఉత్పత్తి, సమాచార సాంకేతికత, అంతరిక్ష తదితర శాస్త్రాలలో గణిత శాస్త్ర నిపుణులు అవసరం ఉన్న దృష్ట్యా, ప్రభుత్వాలు గణిత శాస్త్ర నిపుణులను తయారు చేయాల్సి ఉంది. అలాగే ఐదేళ్ళ నుండి 80ఏళ్ళ పైబడిన వయసు దాటే వరకు వరకు అవిశ్రాంతంగా కృషి గణిత శాస్త్రం లో విశేష కృషి చేసిన మాస్టర్ మైండ్ శకుంతలా దేవి ఆదర్శంగా, విద్యార్థులు భయాన్ని వీడి గణితంలో నిపుణులు కావలసిన అవసరం అనివార్యంగా ఉంది.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# గుడికి వెళ్ళడం మొక్కుబడి కాదు

## సేవించే తీర్థం ఎంతో మేలు చేస్తుంది



**జగిత్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** గుడికి వెళ్ళడం మొక్కుబడి వ్యవహారం కాదు. ఆలయాలను దర్శించుకోవడం వెనుక శాస్త్రీయ ప్రయోజనాలు ఉన్నాయి. అవేంటో చూద్దాం. అసలు గుడి ఎప్పుడు, ఎందుకు, ఎలా ఏర్పడింది? దేవాలయాలకు ఎందుకు వెళ్ళాలి. ఈ విషయమై వేదాలు ఏం చెప్తున్నాయి మొదలైన అంశాలు తెలుసుకోవడం చాలా అవసరం.మనదేశంలో చిన్నా పెద్దా వేలాది దేవాలయాలు ఉన్నాయి. అయితే అవన్నీ వైదిక దేవాలయాల పరిగణనలోకి రావు. నియమాలను పాటించి, నిర్దుష్టంగా నిర్మించిన ఆలయాలను మాత్రమే గురువులు పరిగణిస్తారు. అలాంటివే అత్యంత ప్రసిద్ధి చెందాయి. ఇతర దేవాలయాలు కూడా పవిత్ర ప్రదేశాలే అయినప్పటికీ కొన్ని ఆలయాలు మరింత పునీతమయ్యాయి. స్థలమహత్యాన్ని సంతరించుకున్నాయి.భూమిలో మహత్తరమైన ఆకర్షణ శక్తి తరంగాలు ఎక్కడ ప్రసరిస్తూ ఉంటాయో అక్కడ ఆలయాన్ని నిర్మించాలి. ఇంకా అర్థమయ్యేట్లు చెప్పాలంటే ఉత్తర దక్షిణ ధ్రువాల మధ్య ఎలా ఆకర్షణ శక్తి ఉంటుందో అలా భూమిలో పాజిటివ్ ఎనర్జీ పాసయ్యే చోట ప్రసిద్ధ దేవాలయాలు ఉన్నాయి. అందుకే అలాంటి గుళ్ళలో అడుగు పెట్టగానే తనువూ, మనసూ ప్రశాంతత పొందుతాయి. దేవాలయ గర్భ గృహంలో ఉత్కృష్టమైన ఆకర్షణా తరంగాలు కేంద్రీకృతమైన చోట మూల విరాట్టును నిలిపిన ప్రదేశంలో వేదమంత్రాలు రాసిన తామ్ర పత్రాన్ని (రాగి రేకు) నిక్షిప్తం చేసి ఉంచుతారు. రాగి లోహానికి భూమిలో ఉండే శక్తి తరంగాలను గ్రహించే తత్వం ఉంది. ఆవిధంగా రాగి గ్రహించిన ఆకర్షణను ఆ పరిసర ప్రాంతాలకు విడుదల చేస్తుంది. అందువల్ల రోజూ గుడికి వెళ్ళి మూల విరాట్టు ఉన్న గర్భగుడి చుట్టూ ప్రదక్షిణ చేసే అలవాటు ఉన్నవారికి ఆ తరంగాలు సోకి అవి శరీరంలోకి ప్రవహిస్తాయి. ఎప్పుడో ఒకసారి ఆలయానికి వెళ్ళేవారిలో ఆ శక్తి సోకినా గమనించదగ్గ తేడా తెలీదు. కానీ నిత్యం గుడికి వెళ్ళేవారిలో పాజిటివ్ ఎనర్జీ చేరడం స్పష్టంగా తెలుస్తుంది. ఇకపోతే గర్భగుడి మూడువైపులా పూర్తిగా మూసి ఉండి, ఒక్కవైపు మాత్రమే తెరిచి ఉంటుంది. అందువల్ల గర్భాలయంలో, ముఖద్వారం దగ్గర పాజిటివ్ ఎనర్జీ కేంద్రీకృతమై మరీ అధికంగా ఉంటుంది. గర్భగుడిలో వెలిగించే దీపం ఉత్పత్తి చేసే శక్తి కూడా చెప్పుకోదగ్గదే. ఆలయాల్లో గంటలు మోగిస్తారు. వేద మంత్రాలు పఠిస్తారు. భక్తి గీతాలు ఆలపిస్తారు. ఈ మధురధ్వనులు శక్తిని సమకూరుస్తాయి. గుడిలో దేవుడికి సమర్పించే పుష్పాలు, కర్పూర హారతి, అగరొత్తులు, గంధం, పసుపు, కుంకుమల నుంచి వచ్చే పరిమళాలు శరీరంలో రసాయన చర్య జరపడంవల్ల శక్తి విడుదల అవుతుంది. మూల విరాట్టును ప్రతిష్ఠించిన ప్రదేశం నుండి విడుదలయ్యే మహత్తర శక్తి తరంగాలకు గుడిగంటలు, మంత్ర ఘోష, పూల పరిమళాలు, కర్పూరం, అగరొత్తులు, గంధం, పసుపు, కుంకుమల నుండి వచ్చే అపురూపమైన సుగంధం, తీర్థ ప్రసాదాల్లో ఉండే ఔషధ గుణాలు అన్నీ కలిసి ఎనలేని మేలు జరుగుతుంది. గుడిలో దేవుడికి కొబ్బరికాయ , అరటిపళ్ళు నైవేద్యం పెడతారు. ఈ కొబ్బరిని, అరటిపళ్ళని భక్తులకు ప్రసాదంగా ఇస్తారు. వీటిని సేవించడం వల్ల శరీరానికి అవసరమైన అనేక ఔషధాలు అందుతాయి. తీర్థంలో పచ్చ కర్పూరం, యాలుకలు, సాంబ్రాణి (సంబరేను చెట్టునుండి వచ్చే ధూపద్రవ్యం లేదా సాంబ్రాణి తైలము - తులసి పత్రాలు, లవంగాలు మొదలైనవి కలుపుతారు. ఆయా పదార్థాలు అన్నీ ఔషధగుణాలు కలిగినవే. అలా గుడికి వెళ్ళినవారు సేవించే తీర్థం ఎంతో మేలు చేస్తుంది. రక్తాన్ని శుద్ధి చేస్తుంది. ఆయురారోగ్యాలను ఇస్తుంది. ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండేందుకు తోడ్పడుతుంది. ఇప్పుడు చాలామంది పాటించడం లేదు కానీ పూర్వం ఆలయానికి వెళ్ళేప్పుడు పురుషులు చొక్కా (షర్టు) లేకుండా వెళ్ళేవారు. దాంతో ఆలయ ప్రాంగణంలో ఉండే శక్తి తరంగాలు వేగంగా పురుషుల శరీరంలో ప్రవేశిస్తాయి. స్త్రీలు నిండుగా దుస్తులు వేసుకుని అనవసరమైన చూపులు తమపై పడకుండా జాగ్రత్త పడటం మన సంప్రదాయం కనుక అందుకు బదులుగా నగలు ధరించి వెళ్ళేవారు. లోహానికి శక్తి తరంగాలను త్వరితంగా గ్రహించే శక్తి ఉంటుంది. ఆవిధంగా స్త్రీ పురుషులిద్దరికీ ప్రయోజనం కలుగుతుంది. భక్తులు గుడికి వెళ్ళి దేవుని దర్శించుకుంటున్న సమయంలో గర్భగుడిలో దీపం వెలుగుతుంటుంది. కర్పూర హారతి వెలిగిస్తారు. గంటలు మోగుతాయి. తీర్థ ప్రసాదాలు ఇస్తారు. అలా అన్ని పాజిటివ్ ఎనర్జీలూ సమీకృతమై భక్తులకు ఆనందం, ఆరోగ్యం లభిస్తాయి. మనలో దివ్య శక్తి ప్రవేశించి, తేజస్సు అనుభూతికొస్తుంది. కనుక ఆలయానికి వెళ్ళడం కాలక్షేపం కోసం కాదు, ఎన్నో శక్తి తరంగాలు ప్రవేశిస్తాయని శాస్త్రాలు నిరూపిస్తున్నాయి.

# సమస్యల వలయంలో మాజీ ప్రధాని పి.వి. చదువుకున్న పాఠశాల?

## ఎలాంటి అనుమతి లేకుండా తొలగించిన ప్రహారీ గోడ?




**వేలేర్ ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** వేలేరు మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 201 మంది విద్యార్థులు చదువు కుంటున్నారు కనీసం బాత్రూంలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. పాఠశాలకు పహారి గోడ ఎలాంటి అనుమతి లేకుండా తొలగించారని జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసిన ఎవరు పట్టించుకోవడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో ఉన్న నర్సరీ ఎంపిడిఓ కార్యాలయాన్ని వెంటనే తొలగించాలని దానివల్ల విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుందని విద్యార్థుల తల్లితండ్రులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామస్తుల సమాచారం ప్రకారం ఈ పాఠశాలలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు చదువుకున్నారని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గుర్తించి పాఠశాలను అభివృద్ధి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# బిజెపి లో చేరిన బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు



**జగిత్యాల ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణానికి చెందిన 200 మంది బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ నాయకులు నరేంద్ర మోడీ అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ డా. బోగ శ్రావణి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నిజాంబాద్ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు, జగిత్యాల పట్టణ అధ్యక్షులు రంగు గోపాల్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పడాల తిరుపతి,పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముద రాజు, జిల్లా ఒబిసి మోర్చా అధ్యక్షులు కొక్కు గంగాధర్, ఓద్నాల మహేష్, జిల్లా పట్టణ పదాధికారులు మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మంత్రి పొన్నం కు కృతజ్ఞతలు తెలిపిన హైమద్ అలీ

**కరీంనగర్ ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** ఇటీవల నగర కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ గా నియమితులైన హైమద్ అలీ గారు నేడు నగర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్. ఏ. మొసిన్ తో కలిసి జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ ని వారి కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. తనకు కేటాయించిన ఈ పదవి పట్ల బాధ్యతగా వ్యవహరిస్తానని, ఈ లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం మైనారిటీలను ప్రత్యేకంగా ఓటు అభ్యర్థించడంతోపాటు వారికి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను వివరిస్తానని పొన్నం ప్రభాకర్ కి హైమద్ అలీ తెలియజేశారు. మైనారిటీల సంక్షేమం పట్ల గతంలో కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయాలపై విస్తృత ప్రచారం చేయాలని పొన్నం ఆదేశించారు.

# గ్రామాలలో బూతు కమిటీలు

**వేలేరు ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** వేలేరు మండల కేంద్రంలోని స్టేషన్ ఘనపురం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మరియు టిపిసిసి ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర ఆదేశాల మేరకు వేలేర్ మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలో ఉన్న 12 గ్రామాలలో లోక్సభ ఎన్నికల సందర్భంగా బూత్ కమిటీలు వేయడం జరిగింది ఈ కార్యక్రమంలోమండల సమన్వయ కమిటీ సభ్యులు మండల పార్టీ అధ్యక్షులు కత్తి సంపత్ ఎంపీపీ కేశిరెడ్డి సమ్మిరెడ్డి మాజీ సర్పంచ్ విజయపురి మల్లికార్జున్, మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, లక్ష్మణ్ నాయక్, మాజీ సర్పంచి గోదెల రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ మిల్కూరి మధుకర్, మాజీ సర్పంచ్ రామచంద్ర నాయక్, దేవేందర్ రెడ్డి సంపత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చారిత్రాత్మక కట్టడాలను పరిరక్షించాలి

## పురాతన మెట్లబావి వద్ద హెరిటేజ్ వాక్



**సికింద్రాబాద్ ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** పురాతన, చారిత్రాత్మక కట్టడాలను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైన ఉందని, వాటిని అలాగే మన భవిష్యత్ తరాలకు పదిలంగా అందించాలని ఐకోమస్ దక్షిణ ప్రాంత ప్రతినిధి ప్రొఫెసర్.సూర్యనారాయణ మూర్తి పేర్కొన్నారు. వరల్డ్ హెరిటేజ్ డే సందర్భంగా బన్సీలాల్ పేట డివిజన్ పరిధిలోని పురాతన మెట్లబావి ఆవరణలో ది ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆన్ మాన్యుమెంట్స్ ఆన్ సైట్స్,డెక్కన్ హెరిటేజ్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో స్పీక్ అప్,స్టాండ్ అప్,సేవ్ కల్చరల్ హెరిటేజ్ అనే నినాదంతో ద వాయిస్ ఆఫ్ హెరిటేజ్ బాడ్జ్ 2024 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ వారసత్వ దినోత్సవం సందర్భంగా ఈ నెల 14 తేదీ నుండి నగరంలో చారిత్రక కట్టడాలపై అవేర్నెస్ కల్పిస్తూ..పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎంతో పురాతనమైన చరిత్ర కలిగిన బన్సీలాల్ పేట్ మెట్లబావి వందల టన్నుల చెత్త,చేదారంతో నిండిపోయి నిర్లక్ష్యానికి గురైందని,రైన్ వాటర్ కన్సర్వేటివ్ ప్రాజెక్ట్, జీ హెచ్ ఏంసీ, హెచ్ ఎండీఏ వంటి పలు ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థలు కలసి కట్టుగా చారిత్రాత్మక, పురాతన మెట్లబావి పునరుద్ధరణ పనులను చేపట్టి, 11 నెలల స్వల్ప కాలంలోనే అత్యంత సుందరంగా మెట్లబావిని తీర్చిదిద్ది, సుందర పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దారని తెలిపారు.మన పూర్వీకులు మనకు అందజేసిన చారిత్రాత్మక,పురాతన కట్టడాలను పరిరక్షిస్తూ, భవి తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో భాగంగా జవహర్లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ కళాశాల,శ్రీ వేంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఆర్కిటెక్చర్, జేబీఆర్ ఆర్కిటెక్చర్ కళాశాల విద్యార్థులకు పురాతన మెట్లబావి చరిత్ర,పునరుద్ధరణ వివరాలను తెలిపారు. మెట్లబావి పరిసరాలను విద్యార్థులతో కలసి పరిశీలించారు. కార్యక్రమానికి డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ ఎం. వేదకుమార్, కన్సర్వేటివ్ ఆర్కిటెక్ట్ లు డాక్టర్. వసంత శోభ, ఇందిర లు హాజరయ్యారు.

# పకడ్బందీగా చెక్ పోస్టుల నిర్వహణ

## ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు ఎస్పీ వినోద్ కుమార్



**జగిత్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం, మల్లపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని గండి హన్మడ్లు, ఓబులాపూర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను అదనపు ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.... ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు చెక్ పోస్టులు కీలకపాత్ర వ్యవహరిస్తాయని అన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా బోర్డర్ చెక్ పోస్టులను పకడ్బందీగా 24%ఇ%7 వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లా లోనికి అక్రమ మార్గంలో ఎటువంటి మద్యం, డబ్బు, ప్రజలను ప్రలోభ పెట్టే వస్తువులను జిల్లాకు రాకుండా వివిధ శాఖల సమన్వయంతో 24 గంటల పర్యవేక్షణలో చెక్ పోస్టు ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వాహన తనిఖీలు చేసిన వాహన నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు, ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించండంతో పాటు, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని సిబ్బందికి సూచించారు.

# పశువుల నీళ్ళు కుండీలను పరిశీలించి, కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపిన సీనియర్ సిటిజన్లు

**కాగజ్ నగర్ ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** "పశువుల నీళ్ళ కుండీలను పట్టించుకున్న వారే లేరా"? అనే వార్తకు స్పందించిన జిల్లా కలెక్టరు వెంటనే సంబంధిత శాఖలను ఆదేశించడం, ఆ శాఖ వారు స్పందించి రిపేర్లు చేసి కండీలను నీళ్ళతో నింపడం చకచకా జరిగిన ఉదంతాన్ని జిల్లా సీనియర్ సిటిజన్లు నామనగరు గ్రామంలోని కుండీలను పరిశీలించి సంత్రృప్తిని వ్యక్తం చేసి జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు. ఈ మేరకు వారిని అభినందించుతూ వారికి అసోసియేషన్ తరపున లేఖను పంపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ, నాయకులు కలికోట రమణయ్య, కె. పురుషోత్తం వాహాబ్, జగదీశ్వర్ గ్రామస్తులు కాంతాల రాజారెడ్డి ఎరిగేటి బాపు, ఎరిగేటి వాసు, అల్లం వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# బండి సంజయ్ వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు




**కరీంనగర్ ఏప్రిల్ 20 (ప్రజామంటలు):** పొన్నం ప్రభాకర్ ఒక కడిగిన ముత్యం లాంటి వారు. గడిచిన 5 ఎండ్లలో బండి సంజయ్ చేసింది కేవలం తీగలగుట్ట పల్లి రైల్వే బ్రిడ్జి నిర్మాణం మాత్రమే. ఆ పనులూ అరకొరగా జరుగుతున్నాయి. బండి కి హిందీ రాదు, ఇంగ్లీష్ అసలే రాదు. ఇక పార్లమెంట్ లో ప్రజా సమస్యలపై ఎలా వివరిస్తారని ప్రశ్నించారు. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి గారు, జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ పలువురు నాయకులతో కలిసి ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ. హుస్నాబాద్ లో బిజెపి పార్టీలో చేరిన వారు పొన్నం ప్రభాకర్ గారి పై చేసిన వ్యాఖ్యలను ఖండించారు. మా నాయకుడు పొన్నం ప్రభాకర్ కు అనుచిత వ్యాఖ్యలు, అభ్యంతర వ్యాఖ్యలు చేయడం తెలియదు, వారు సంస్కారం కలిగిన వ్యక్తి. బిజెపి నాయకులు మాతో వస్తె పొన్నం చేసిన అభివృద్ధిని చూపిస్తాం.రాబోయే ఎన్నికల్లో బండి సంజయ్ ఓటమి ఖాయమనీ తెలిపారు. పులి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ.... పొన్నం ప్రభాకర్ పై వ్యాఖ్యలు చేసే బిజెపి నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలి.ఎన్నికల అనంతరం ఎర్రగడ్డలో బండి కి గది సిద్ధం. హుస్నాబాద్ లో బిజెపి అభ్యర్థికి డిపాజిట్ రాలేదు. బండి సంజయ్ గతంలో కార్పొరేటర్ గా ఉన్నప్పుడు నాటి యంపి పొన్నం వద్దకు దొడ్డి దారిన వచ్చి పనులు చేయించుకున్నారని ఆరోపించారు. మతం పేరుతో రాజకీయం చేసే మోడీ రాజ్యాంగాన్ని మారుస్తామని చెబుతుంటే బిజెపి నాయకులకు సిగ్గనిపించటం లేదా అని ప్రశ్నించారు. విలేకరుల సమావేశంలో నాయకులు రహమతుస్సేన్ హైమద్ అలీ ఎస్ ఏ మోసిన్ రామిడి తిరుపతి ధర్నా సింగ్ బొబ్బిలి విక్టర్ కుంబాల రాజ్ కుమార్, ఆమీర్, సిరికొండ శివప్రసాద్, గంగుల దిలీప్, పోరండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి నిజామాబాద్ పట్టణంలో ఎన్నికల ప్రచారం. టిఫిన్ సెంటర్ లో అల్పాహారం తీసుకున్న జీవన్ రెడ్డి రాబోయే ఎంపీ ఎన్నికల్లో అండగా నిలువాలని జీవన్ రెడ్డి స్థానికులను కోరారు.

# లక్ష్మీపూర్ అంగన్వాడి కేంద్రాలలో స్కూల్ డే

గొల్లపల్లి ఏప్రిల్ 20 (ప్రజామంటలు):





గొల్లపల్లి మండలంలోని లక్ష్మీపూర్ అంగన్వాడీ కేంద్రాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా స్కూల్ డే కార్యక్రమంలో మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లల యొక్క తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి మంచి అలవాట్లు సంభాషణ ఆటలు పాటలు కథ సంభాషణ శాస్త్రీయ పరిజ్ఞానం మొదలైన కార్యక్రమాలు తల్లుల ఆధ్వర్యంలో పిల్లలతో చేయించి పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రీస్కూల్ విద్య ప్రాముఖ్యత బాల్యారంబ దశ అతి ముఖ్యమైన భాగాలలో పూర్వ ప్రాథమిక విద్య ఒకటి ఇది ఐసిడిఎస్ కు మూలస్తంభం లాంటిది ఈ విద్య యొక్క ముఖ్య ఉద్దేశ్యం పిల్లలకు ఆనందంగా ఆటపాటలతో కూడుకున్న కార్యక్రమాలను అందించి ప్రాథమిక పాఠశాలలో చేర్చడానికి వారిని సంసిద్ధులను చేయడం పిల్లల సమగ్ర వికాసం మీద కేంద్రీకరించ బడినది. పిల్లల సృజనాత్మకత శక్తిని వ్యక్తీకరించడం సామాజిక ఉద్వేగ మానసిక శారీరక అభివృద్ధి కండరాభివృద్ధి భాషాభివృద్ధి చిన్న కండరాల అభివృద్ధి పెద్ద కండరాల అభివృద్ధి కంటికి చేతికి సమన్వయము. ఈ పూర్వ ప్రాథమిక విద్యలో పిల్లలకు అందించడం జరుగుతున్నది. తప్పనిసరిగా మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించవలెనని వారికి ఆటపాటల ద్వారా విద్యను అందించడం పిల్లలు అందరితో కలిసిమెలిసి బడికి అలవాటు చేయడము నర్సరీ త్రీ ప్లేసు ఎల్కేజీ ఫోర్ ప్లస్ యూకేజీ అంగన్వాడి టీచర్లు ప్రణాళిక ప్రకారం పిల్లలకు సంవత్సరంలో మూడు సార్లు అభివృద్ధి సూచికలు శారీరక సామాజిక వ్యక్తిగత భావోద్వేగా మేధో వికాసం భాష బడికి సంసిద్ధత మొదలైన కార్యక్రమాలు నిర్వహించి పిల్లలు పాల్గొంటున్న వారి స్థితిని గమనించి వారికి ఆగస్టు డిసెంబరు ఏప్రిల్ నెలలలో వీరిని అసెస్ చేసి వారికి స్టార్స్ ఇవ్వడం తల్లులకు అవగాహన కలిగించనైనది. తల్లులతో కూడా ప్రీ స్కూల్ ప్రాముఖ్యత గూర్చి ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ స్వప్న, తిరుమల, గర్భవతులు, బాలింతలు, తల్లులు, తండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి ఆహ్వాన పత్రిక

గొల్లపల్లి ఏప్రిల్ 20 (ప్రజామంటలు):



గొల్లపల్లి మండలంలోని భీమ్ రాజుపల్లి గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి నూతన ఆలయ నిర్మాణ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎంపి అభ్యర్థి వంశీకృష్ణ ను ఆహ్వానిస్తూ భీమ్ రాజుపల్లి ఆలయ నిర్మాణ కమిటీ, గ్రామ ప్రజలు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మన కుమార్, కంది స్వామి, తక్కల భూమయ్య, సింగారపు లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీరామ పట్టాభిషేక నాట్య ప్రదర్శన భాదేల స్వప్నలత బృందంచే ప్రదర్శన

జమ్మికుంట ఏప్రిల్ 20 (ప్రజామంటలు):

జమ్మికుంట మున్సిపల్ పరిధిలో ని రైల్వే స్టేషన్ సమీపంలో గల శ్రీ సీత రామచంద్ర ఆలయం లో శుక్రవారం రాత్రి గరుడ సేవ (చిన్న రథోస్సవం )కార్యక్రమం సందర్బంగా జోశ్విక నాట్య కళాక్షేత్రం బృందం గురువు భాదేలా స్వప్నలత స్టూడెంట్స్ ఆధ్వర్యంలో శ్రీరామచంద్రమూర్తి యొక్క జీవిత చరిత్రను నృత్య రూపంలో ప్రదర్శించడం జరిగింది. ఇట్టి ప్రదర్శన తిలకించిన భక్తులు ఆనందాన్ని వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాట్య కళా బృందం గురువు తో పాటు విద్యార్థులు బాదేల యశస్విని, సహస్ర, రూపిని, సామ్రాట్, సాత్విక, శాలిని, సంహిత, సరయు, లౌక్య, వైభవి తదితరులు పాల్గొన్నారు.









# గొల్లపెల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థులకు అంతర్జాతీయ బహుమతులు

గొల్లపల్లి ఏప్రిల్ 20 (ప్రజామంటలు):

రంగోత్సవ్ ఫౌండేషన్ , ముంబాయి వారు నిర్వహించిన అంతర్జాతీయ పోటీలలో ఆదర్శ పాఠశాల గొల్లపల్లి విద్యార్థులు ప్రతిభ చూపారు. పాఠశాల విద్యార్థులు ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్, గ్రీటింగ్, కలరింగ్, కొలాజ్, టాటూ,ఫొటోగ్రఫి, తదితర తొమ్మిది రకాల పోటీల్లో పాల్గొనగా జాస్యా బేగం ద్వితీయ బహుమతి పొంది అమేజాన్ అలెక్సా పరికరం , కాస వైశ్విక, తొట్ల మనోజ్ కుమార్లకు బోట్ స్మార్ట్ వాచ్ లు, గ్రీష్మ ,రిషిత,దివ్య, సాహితి లకు అర్ట్ మెరిట్ అవార్డులు , పద్నాలుగు ఇంటర్నేషనల్ మెడల్స్,ఏడు కన్సోలేషన్ బహుమతులు, మెమెంటోలు , సర్టిఫికెట్లు, ఇతర బహుమతులు లభించాయి. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. విద్యార్థులను ప్రోత్సహించినందుకు గాను పాఠశాల ప్రిన్సిపల్ ఈరవేణి రాజ్ కుమార్ కు వరల్డ్ పర్ఫార్మెన్స్ అవార్డు వైస్ ప్రిన్సిపల్ కె. నగేష్ కు గ్లోబల్ అవార్డు' పోటీల జిల్లా కన్వీనర్ వనపర్తి రాజశేఖర్ అందజేసారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఈరవేణి రాజ్ కుమార్ మాట్లాడుతూ.... అంతర్జాతీయ పోటీల్లో తమ విద్యార్థులు బహుమతులు సాధించడం ఆనందంగా వుందని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు సాధించడానికి విద్యార్థులకు ఇది స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. బహుమతులు సాధించిన విద్యార్థులకు పాఠశాల ఆంగ్లోపాధ్యాయులు జి.వి.రమణ మార్గదర్శకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో రంగోత్సవ్ జిల్లా కన్వీనర్ రాజశేఖర్, పాఠశాల ప్రిన్సిపల్ రాజ్ కుమార్ తో పాటుగా, వైస్ ప్రిన్సిపల్ నగేష్,గైడ్ టీచర్ రమణ, విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయులు అరుణ్ కిరణ్, మురళీధర్, రాకేష్ , ప్రవీణ్, రవికుమార్, సంధ్యారాణి, రమాదేవి, హరిప్రియ, అర్చన, అన్నపూర్ణ విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.









# దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి

## టీజేయస్ నాయకులు కంతి మోహన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 20 (ప్రజామంటలు):

దేశవ్యాప్తంగా నేడు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని తెలంగాణ జన సమితి రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షుడు, కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి కంతి మోహన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ లో టీజేయస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన వ్యవసాయ చట్టాలు– ప్రమాదంలో భారత ప్రజాస్వామ్యం అంశంపై మనమేం చేద్దాం అన్న రాష్ట్రస్థాయి వర్క్ షాప్ అంశానికి ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పదేళ్లుగా ప్రధాన మంత్రి తీసుకుంటున్న ఒంటెద్దు పోకడలు, అనాలోచిత నిర్ణయాల వల్ల నేడు దేశంలో ప్రజాస్వామ్య విలువలు మంట గలసిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా రైతు వ్యతిరేక చట్టాల వల్ల వ్యవసాయదారుల నమ్మకాన్ని ప్రధాని కోల్పోయారని అన్నారు. ఈ వర్క్ షాప్ లో వివిధ అంశగాలపై ప్రొఫెసర్ కోదండరామ్ తో పాటు హరగోపాల్, డీ. నరసింహారెడ్డి, ఎన్. వేణుగోపాల్, కన్నెగంటి రవి, సయ్యద్ సలీం పాషా తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అస్తవ్యస్తం: మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

## రామ కిష్టయ్య సంగన భట్ల

ధర్మపురి ఏప్రిల్ 20 (ప్రజామంటలు):

తెలంగాణ రాష్ట్రంలో నాలుగు నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన అస్తవ్యస్తంగా కొనసాగుతోందని, ఈ విషయంపై ప్రశ్నిస్తే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై కాంగ్రెస్ నేతలు దాడులు, దౌర్జన్యం చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. మరోవైపు పంట నష్టం వల్ల ఇప్పటికే 209 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి ఆలయాన్ని శనివారం కొప్పుల ఈశ్వర్ కుటుంబ సమేతంగా దర్శించుకుని, దేవస్తానంలోని అన్ని ఆలయాలలో ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామయ్య గృహంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలు పార్టీ శ్రేణులు

నిర్వహించగా ఈశ్వర్ స్వయంగా హాజరై కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు చేపట్టి ప్రజల మనసు దోచుకున్నది తమ బీఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కోటి 20 లక్షల ఎకరాలకు సాగునీరు అందించి వ్యవసాయాన్ని పండుగలాగా మార్చిందని అన్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో



ఎక్కడైనా ఉన్నారా అలాంటి వ్యక్తికి రాష్ట్రంపై ప్రేమ ఉంటుందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కో వ్యవస్థను నాశనం చేసే పనిలో ఉందని అన్నారు. బూటకపు హామీలు, మాటలను నమ్మి, మోసపోయి కాంగ్రెస్ ను గెలిపించారని, పార్లమెంట్ ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్ ను బలపరిస్తే ప్రజలు తమకు తాము అభివృద్ధి నిరోధించుకున్న వారు అవుతారని, తెలంగాణ రాష్ట్రం సాధించిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ పెద్దపెల్లి అభ్యర్థి అయిన తనను గెలిపించాలని కొప్పుల ఈశ్వర్ కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తెమ్మ, వైస్ చైర్మన్ ఐ.రామయ్య, జెడ్పిటిసి బత్తిని అరుణ, ఎంపిపి చిట్టిబాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ అయ్యోరి రాజేష్, వైస్ చైర్మన్ అక్కనపెల్లి సునీల్, మహిళ నాయకురాలు మోకనపెల్లి రాజమ్మ, నాయకులు భీమన్న, శేఖర్, శ్యామ్, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

## ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**రామ కిష్టయ్య సంగన భట్ల**



ధర్మపురి ఏప్రిల్ 20 (ప్రజామంటలు): రాబోయే రోజుల్లో ధర్మపురి నియోజకవర్గ పరిధిలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి పట్టణ తలాపున గోదావరి నది ఉన్నప్పటికీ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా త్రాగునీటి ఎద్దడి నెలకొందని సాధ్యమైనంత త్వరగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. ధర్మపురి కాంగ్రెస్పా పార్టీ యువ నాయకులు, మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్ తన దివంగత నానమ్మ, అమ్మమ్మ, తాతయ్యల జ్ఞాపకార్థం పట్టణ ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన త్రాగునీటి సరఫరాకు సంబందించిన వాటర్ ట్యాంకర్ ను శనివారం విప్ లక్ష్మన్ కుమార్ ప్రారంభించారు. పట్టణ ప్రజల మంచినీటి సమస్యను గుర్తించి నీటి సరఫరాకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ట్యాంకర్ ఏర్పాటు చేసిన చీపిరిశెట్టి రాజేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా అడ్లూరి మాట్లాడుతూ.. గత ఏడాది వర్షాభావ పరిస్థితులతో పాటు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నియోజకవర్గ పరిధిలో నీటి సమస్య జఠిలమైందని అన్నారు. అయినప్పటికీ నీటిసమస్యను తాత్కాలికంగా పరిష్కరించేందుకు ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ వద్ద కోటి రూపాయల నిధులు డిపాజిట్ చేసినట్లు ఆయన తెలిపారు. అడుగు దూరంలో గోదావరి నది ఉన్నప్పటికీ మిషన్ భగీరథ కింద సుదూరంలోని డబ్బా ప్రాంతం నుండి నీళ్ళు తెప్పించుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం త్వరలోనే కనుగొంటామని అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం పట్టణ అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్, పిసిసి సభ్యులు, మండల పార్టీ అధ్యక్షులు ఎస్.దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, నాయకులు జక్కు రవీందర్, చిలుముల లక్ష్మణ్, జె. సుముఖ్, ఎస్.నరేందర్, బొంగురాల వాసు, చల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి







జగిత్యాల ఏప్రిల్ 20 (ప్రజామంటలు): ఎన్నికల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలని నిజామాబాద్ పార్లమెంటు నియోజక వర్గం వ్యయ పరిశీలకులు డి.ఎం. నింజే అన్నారు. శనివారం ఐడిఒసి లోని కాన్ఫరెన్స్ లో జిల్లా ఎన్నికల అధికారిణి, జిల్లా కలెక్టర్ తో కలిసి వివిధ ఎన్నికల విభాగం అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ఎన్నికలకు సంబంధించిన అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని, మాడల్ కోడ్ అమలు పరచాలని అన్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు విధులు నిర్వహించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ..జిల్లాలో ఎన్నికలకు సంబంధించిన అన్ని టీమ్ లను ఏర్పాటు చేశామని, అధికారులు సిబ్బంది ఎన్నికల విధులు నిర్వహిస్తున్నారు అని వివరించారు. అనంతరం జిల్లా మానిటరింగ్ సెల్, కంట్రోల్ రూం, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ లను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల ఆర్డీఓ లు మధుసూదన్, ఆనంద్ కుమార్, జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సత్యనారాయణ, డిప్యూటీ సీఈఓ రఘువరన్, ఇన్ కమ్ టాక్స్ అధికారులు, ఏఈఓ లు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు తీసేయాలి

**ఇస్లాం దేశాలు ఒకరిని మించి ఒకరు హిందు దేవాలయాలు కడుతున్నారు**

**అందరు బీజేపీ లోకి వస్తున్నారు - ఆఖరికి రేవంత్ రెడ్డి కూడా వస్తాడు**

**రేవంత్ రెడ్డి కి లోపల హిందుత్వం ఉంది కానీ ఏం చేయలేక పోతున్నాడు**

**నిజామాబాద్ ఎంపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ వివాదాస్పద వ్యాఖ్యలు**

జగిత్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజామంటలు): నిజామాబాద్ బిజెపి ఎంపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. జగిత్యాలలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ.... వక్ఫ్ బోర్డు తీసేయాలని డిమాండ్ చేశారు. ఇస్లాం దేశాలు ఒకరిని మించి ఒకరు హిందు దేవాలయాలు కడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ దేశాన్ని విభజన చేసిందని, కాంగ్రెస్ నాయకులు పిచ్చి పిచ్చి మాటలు మాట్లతున్నారని విమర్శించారు. 370 తీసేస్తం, త్రిబుల్ తలక్ తెస్తాం అంటున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎఎ ను ఎందుకు విమర్శిస్తున్నారు.పాపులేషన్ తగ్గించే ప్రయత్నం చేయలేదు.దేశంలో ఒకే చట్టం ఉండాలి దాన్ని ఎందుకు ఇంప్లిమెంట్ చేయలేదు.రాజ్యాంగ లో సెక్యులర్ పదం ఎందుకు పెట్టారు. మథుర లో శ్రీకృష్ణుని జన్మస్థలం లో దర్గా ఎందుకు కట్టారు.

**70 సంవత్సరాలు ఏం చేశారు?**

ఆరు గ్యారంటీ లు ఏమైనవి. మహిళలను మోసం చేస్తున్నారు. అబుదాబి కింగ్ రాముని గుడి కట్టాడు. మనమందరం జై శ్రీ రామ్ అంటున్నాము కానీ ఇస్లాం రాజు జయ శ్రీరాం అంటున్నాడు. ఇతర దేశాల్లో కూడా బిజెపి క్రేజ్ ఉందన్నారు.కాంగ్రెస్ లో నుండి ముఖ్య నాయకులు అందరూ వెళ్లిపోతున్నారు. అందరు బీజేపీ లోకి వస్తున్నారు, ఆఖరికి రేవంత్ రెడ్డి కూడా వస్తాడు అన్నారు.రేవంత్ రెడ్డి కి లోపల హిందుత్వం ఉంది కానీ ఏం చేయలేక పోతున్నాడని అన్నారు.కాంగ్రెస్ వాళ్ళకి ఎజెండా నే లేదు. ప్రజలకు ఏం చేస్తామో, ఏమి హామీ ఇస్తారో చెప్పట్లేదు, ప్రజలను మాత్రం ఓట్లు అడుగుతున్నారు. సీబీఐ నీ రాష్ట్రంలో ఎందుకు అలో చేయట్లేదు చెప్పాలని డిమాండ్ చేశారు.ఆయుష్మన్ భారత్ రాజీవ్ గాంధీ బొమ్మ లేదని అలో చేయట్లేదన్నారు.నిజామాబాద్ లో ప్రజలు జగిత్యాల జీవన్ రెడ్డి పోటీ చేస్తున్నారని అనుకోవట్లేదు అందరూ ఆర్మూర్ జీవన్ రెడ్డి పోటీ చేస్తున్నారు అని అనుకుంటున్నారని ఎద్దేవ చేశారు. నేను అడిగిన ప్రశ్నలకు కాంగ్రెస్ వాళ్లు సమాధానం చెప్పాలన్నారు. జగిత్యాల పట్టణంలో నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ తో కలిసి ప్రెస్ మీట్ లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి పాల్గొన్నరు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పడాల తిరుపతి, రైతు నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రగిల్ల సత్యనారాయణ, జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు కోడిపల్లి గోపాల్ రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు కొక్కు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠతో రామాలయం, హనుమాన్ ఆలయాలకు కొత్త శోభ

**కాల్వ సదాశివరెడ్డి దాతృత్వంతో 13 ఫీట్ల విగ్రహం ఏర్పాటు**

**దాతను అభినందిస్తున్న అర్చకులు, భక్తులు, గ్రామస్తులు**



హుజూరాబాద్ ఏప్రిల్ 20 (ప్రజామంటలు): హుజూరాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో గల ఆంజనేయస్వామి దేవాలయానికి విశిష్టత ఉంది. ఇక్కడి హనుమాన్ దేవుడిని దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయనే విశ్వాసం భక్తుల్లో ఉంది. అయితే ఇటీవల ఇదే గ్రామానికి చెందిన కాల్వ సదాశివ రెడ్డి కుటుంబ సభ్యుల దాతృత్వంతో ఏర్పాటు చేసిన ఆభయాంనేయస్వామి విగ్రహ్ ప్రతిష్ఠతో రామాలయం, హనుమాన్ దేవాలయాలకు కొత్త శోభ సంతరించుకుంది. కీ.శే. కాల్వ (గుడిపాటి) రాజి రెడ్డి పేరున సతీమణి సుమతి, కుమారుడు కాల్వ సదాశివరెడ్డి స్వరూప దంపతులు రూ. లక్షా 65 వేలతో 13 ఫీట్ల ఎత్తుతో ఆభయాంజనేయస్వామి విగ్రహం ఏర్పాటు చేయగా ఇటీవల శ్రీసీతారాముల కళ్యాణం సందర్భంగా విగ్రహ్ ఆవిష్కరణ మహెూత్సవాన్ని వైభవంగా జరిపించారు. ఈ సందర్భంగా కాల్వ సదాశివరెడ్డి కుటుంబ సభ్యులను ఆలయ ధర్మకర్త, ప్రధాన అర్చకులు ఉదయమర్రి కృష్ణమూర్తిశర్మ, అర్చకులు శ్రీమాన్ వెంకటాచార్యులతో పాటు గ్రామ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, భక్తులు, గ్రామస్తులు అభినందిస్తున్నారు.

# ఏప్రిల్ 22 న కెసిఆర్ బస్సు యాత్ర



జగిత్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజామంటలు): లోక్ సభ ఎన్నికల ప్రచా రంలో భాగంగా బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కె చంద్రశేఖర్ రావు ఈనెల 22 నుంచి మే 10 వరకు రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర నిర్వహించ నున్నారు. కెసిఆర్ బస్సు యాత్రకు అనుమతి కోసం బిఆర్ఎస్ అధికార ప్రతినిధి కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి శుక్రవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ను కలిశారు.ఈ మేరకు బస్సు యాత్ర వివరాలను వికాస్ రాజ్కు వాసుదేవా రెడ్డి అందజేశారు. కెసిఆర్ యాత్రకు తగిన భద్రత కల్పించాలని సిఇఒను కోరారు.యాత్రకు పోలీసుల సహకారం అందించేలా చూడాలని కోరారు.సమస్యాత్మక ప్రాంతాల్లో అవసరమైతే కేంద్ర బలగాలను మోహరించి ఎన్నికలు పారదర్శకంగా ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని వికాస్ రాజ్ను కోరినట్లు వాసుదే వరెడ్డి తెలిపారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా చూడాలని వాసుదేవా రెడ్డి సిఇఒను కోరారు. బస్సు యాత్ర ద్వారా ప్రజలకు కెసిఆర్ భరోసా కల్పిస్తారన్నారు.పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బంది పడుతు న్నారని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చి న హామీలు ఒక్కటి కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేక పోయిందని వాసు దేవరెడ్డి ఆరోపించారు.కేంద్రంలోని బిజెపి, రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యాలే ప్రధాన అస్త్రాలుగా బిఆర్ఎస్ లోక్‌సభ ఎన్ని కల ప్రచారం చేపట్టనుంది. ఇదే సమయంలో పదేళ్ల బిఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల లబ్ధిని వివరించేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొ న్న పరిస్థితులు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని పదేళ్ల తమ పాలనలో తీసుకున్న చర్యలను వివరిస్తూ, ప్రజల్లోకి వెళ్లేలా ప్రచార కార్యక్రమాలను బిఆర్ఎస్ సిద్ధం చేస్తోంది.

## పదవి విరమణ ప్రయోజనాలను నగదు రూపంలో చెల్లించాలి

## పిఆర్టియుటిఎస్ నాయకులు



మేడిపల్లి ఏప్రిల్ 20 (ప్రజామంటలు): ఉపాధ్యాయుల ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ నగదు రూపంలో చెల్లించాలని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యాల్ల అమర్నాథ్ రెడ్డి బోయినపల్లి ఆనందరావు కోరారు. మేడిపల్లి మండలం వల్లంపల్లి ప్రాథమిక పాఠశాలలో పదవీ విరమణ పొందుతున్న అయిల్నేని నరేందర్ రావు సెకండరీ గ్రేడ్ టీచర్ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవి విరమణ పొందుతున్న ఉద్యోగ ఉపాధ్యాయుల ప్రయోజనాలను నగదు రూపంలో చెల్లించాలని బాండ్స్ రూపంలో ఇవ్వాలనుకోవడం ప్రభుత్వ అనాలోచిత చర్యాన్ని వారు కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినెల 1వ తేదీన జీతాలు చెల్లిస్తున్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని వారు కోరారు. ప్రభుత్వం పాఠశాలలకు ఉచిత విద్యుత్ పారిశుధ్యం కార్మికులను నియమిస్తామనడం అభినందనీయం అని వారన్నారు. ఈ సందర్భంగా నరేందర్ రావు గారిని ఘనంగా సన్మానించారు నరేందర్ రావు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట అసోసియేట్ అధ్యక్షులు ఎవియన్ రాజు చంద్రప్రకాష్ రెడ్డి మహేష్, శ్రీనివాసరెడ్డి, మండల బాధ్యులు వేణుగోపాలరావు, శ్యాంసుందర్ రత్నాకర్ రావు బొమ్మకంటి శ్రీనివాస్, గంగాధర్, గుర్రం శ్రీనివాస్, విజయరావ్, చంద్రశేఖర్ సురేందర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దీక్ష పరులకు అన్నదానం

## పాల్గొన్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



జగిత్యాల ఏప్రిల్ 20 (ప్రజామంటలు): రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో హనుమాన్ దీక్షపరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొని, హనుమాన్ ఆలయం లో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. అనంతరం అన్నదాన కార్యక్రమంలో మంచినీళ్ళ దాత రాజలింగం ను ఎమ్మెల్యే సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెరుకు జాన్, ఏలేటి రాజిరెడ్డి, సత్తి రెడ్డి, రాజీ రెడ్డి, నరేష్, రమేష్, శ్రీనివాస్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి కళ్యాణం

## పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు







ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 20 (ప్రజామంటలు): ఇబ్రహీంపట్నం మండలంలోని గోధూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవం శనివారం కన్నుల పండుగ జరిగింది, ఈ మహెూత్సవంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అంతకుముందు ఆలయ వేద పండితులు జువాడి కృష్ణారావుకు ఘన స్వాగతం పలికి ఆశీర్వచనం అందజేసి ప్రసాద వితరణ చేశారు, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణారావుకు ఘన సన్మానం చేశారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోటగిరి వెంకటస్వామి, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి, మండల పరిషత్ మాజీ సభ్యుడు ప్రభాకర్, గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, వెంకటేశ్వర స్వామి భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# నిజామాబాద్ జిల్లాలో కురిసిన భారీ వర్షం

నిజామాబాద్ ఏప్రిల్ 20 (ప్రజామంటలు): నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లి మండలంలో శనివారం ఉదయం వర్షం బీభత్సం సృష్టించింది. సుమారు 40నిమిషాల పాటు బలమైన ఈదురు గాలుల తో కురిసిన భారీ వర్షంతో పలు పంటలకు నష్టం వాటిల్లింది.పలుచోట్ల బలంగా వీచిన ఈదురు గాలులకు వరి, జొన్న, నువ్వు పంటలు నేల వాలాయి. వరి కోతలు కొనసాగుతున్నందున రోడ్లపై ఆరబెట్టిన వరి ధాన్యం భారీ వర్షానికి తడిసిపోయింది.పలువురు రైతులు వరి ధాన్యాన్ని కాపాడుకు నేందు కు ప్లాస్టిక్ కవర్లను కప్పి ఉంచినప్పటికీ ఈదురు గాలుల మూలంగా కవర్లు తొలగిపోవడంతో ధాన్యం తడవగా, మరికొందరు రైతులకు సంబంధించిన మరి దాన్ని ప్లాస్టిక్ కవర్లు ఉన్నప్పటికీ భారీ వర్షం మూలంగా అడుగు భాగం లో ఉన్న ధాన్యం తడిసింది.బలంగా వీచిన ఈదురు గాలులతో కూడిన వర్ష మూలంగా పలుచోట్ల చెట్లు వేర్లతో సహా, మరి కొన్ని చెట్ల కొమ్మలు విరిగి రోడ్డుకు అడ్డంగా పడ్డాయి. భారీ వర్షం, బలంగా వీచిన ఈదురుగాలుల మూలంగా వరి పంటకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లినట్లు రైతులు వాపోతున్నారు.కోతకు వచ్చిన వరి గింజలు నేలరాలడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో పడిపోయారు.చేతికొచ్చింది అనుకున్న పంట చెడగొట్టు వానల మూలంగా నేల పాలవ్వడంతో లక్షల్లో నష్టం వాటిల్లినట్లు రైతులు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు.తడిసిన వరి ధాన్యం రంగు మారి, మొలకలు వస్తే కొను గోలు కేంద్రాల్లో మద్దతు ధర లభించక ఇబ్బందులు ఎదురవుతాయని రైతుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాల మూలంగా నష్టపోయిన పంటలకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## వేల సంఖ్యలో దీక్ష స్వాముల మాల విరమణ

## కొండగట్టులో ఆర్జిత సేవలు రద్దు



జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20 (ప్రజామంటలు): కొండగట్టులో ఆర్జిత సేవలు రద్దు చేశారు.జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఏప్రిల్ నెల 22 నుండి 24 వరకు అన్ని ఆర్జిత సేవలు రద్దు చేస్తున్నట్టు ఈవో చంద్ర శేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెండు రోజులు భక్తులు, దీక్ష స్వాములు వేల సంఖ్యలో విచ్చేసి మాల విరమణ చేయనున్నందున ఆ సేవలు రద్దు చేశామన్నారు.

# “ఇది పొరుగువారి హక్కు”..

## రోహిత్ శర్మ వ్యాఖ్యలపై అఫ్రిది రెస్పాన్స్



ఇండియా-పాకిస్తాన్ మధ్య ద్వైపాక్షిక క్రికెట్ సంబంధాలపై ఇటీవల భారత కెప్టెన్ రోహిత్ శర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య క్రికెట్ మ్యాచుల్ని పున:ప్రారంభించడం వల్ల టెస్టు క్రికెట్‌కి పెద్ద ఊపునిస్తుందని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలపై పాకిస్తాన్ మాజీ స్టార్ ప్లేయర్ షాహీద్ అఫ్రిది స్పందించారు. ఇరు దేశాల మధ్య నెలకొన్న రాజకీయ విభేదాల కారనంగా దశాబ్దకాలంగా ద్వైపాక్షిక సిరీస్ జరగలేదు. క్లబ్ ప్రైరీ ఫైర్ పోడ్‌కాస్ట్ చర్చ సందర్భంగా.. ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ రోహిత్ శర్మని ప్రశ్నిస్తూ%ూ% “భారతదేశం పాకిస్తాన్‌తో క్రమం తప్పకుండా ఆడటం టెస్ట్ క్రికెట్‌కి అద్భుతంగా ఉంటుందని మీరు అనుకోవడం లేదా..?” అని అడిగారు. ఈ ప్రశ్నకు రోహిత్ శర్మ బదులిస్తూ..” నేను దీన్ని పూర్తిగా నమ్ముతున్నాను, వారిది మంచి జట్టు, అద్భుతమైన బౌలింగ్ లైనప్ ఉంది. మంచి పోటీ ఇస్తుంది. చివరి టెస్ట్ 2007-08లో జరిగింది. పాకిస్తాన్‌తో ఆడటానికి నేను ఇష్టపడుతాను. ఇరు జట్ల మధ్య పోటీ గొప్పగా ఉంటుంది. ఐసీసీ ట్రోఫీల్లో వారితో ఆడుతున్నాము.” అని అన్నారు. రోహిత్ వ్యాఖ్యలపై అఫ్రిది స్పందిస్తూ ఇది సానుకూల ప్రకటన అని ప్రశంసించారు. భారత్-పాకిస్తాన్ మధ్య విభేదాలను పరిష్కరించడానికి క్రీడలు సహాయపడతాయని అన్నారు. “భారత కెప్టెన్ నుంచి ఇది సానుకూల ప్రకటన. అతను భారత రాయబారి కూడా. పాకిస్తాన్-ఇండియా మధ్య సంబంధాల గురించి మేము ఎప్పటి నుంచో చెప్పాము. క్రీడలు ముఖ్యంగా క్రికెట్ గురించి మాట్లాడాం. మేము భారత్ వెళ్లి క్రికెట్ ఆడేవాళ్లం ఇది సంబంధాలను పెంచుతుంది. మంచి సంబంధాలను కలిగి ఉండటం పొరుగువారి హక్కు” అని అఫ్రిది సమా టీవీతో అన్నారు.

## ఎన్ని కోట్లు ఖర్చైనా రోహిత్‌ను తీసుకుంటాం

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్ 2024) సీజన్-17 ముగియకముందే, ఐపీఎల్ మెగా వేలం చర్చలు ప్రారంభమయ్యాయి. ఈ వేలానికి ముందు అన్ని ఫ్రాంచైజీలు తమ ఆటగాళ్లలో చాలా మందిని విడుదల చేయాల్సి ఉంటుంది. అంటే ఐపీఎల్ మెగా యాక్షన్ రూల్ ప్రకారం కేవలం నలుగురు ఆటగాళ్లను మాత్రమే జట్టులో రిటైన్ చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ మెగా వేలంపై మరింత ఆసక్తి కలగ డానికి కారణం రోహిత్ శర్మ. ఈ ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ తరఫున రోహిత్ శర్మ సింగిల్ ప్లేయర్‌గా ఆడుతున్నాడు. గత పదేళ్లుగా ముంబై జట్టుకు కెప్టెన్‌గా కనిపించిన హిట్ మ్యాన్ ను ఈసారి కెప్టెన్సీ నుంచి తప్పించింది ముంబై ఫ్రాంచైజీ. ప్రస్తుతం అతనికి బదులుగా హార్దిక్ పాండ్యా ముంబై ఇండియన్స్ జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. అందుకే రోహిత్ శర్మ వచ్చే ఏడాది ముంబై ఇండియన్స్‌కు ఆడడని వచ్చాయి. ఈ వార్తల మధ్య, %ూూ% 2025లో పంజాబ్ కింగ్స్ జట్టుకు హిట్‌మ్యాన్ నాయకత్వం వహిస్తాడనే వార్త వైరల్‌గా మారింది. ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్ తర్వాత పంజాబ్ కింగ్స్ యజమాని ప్రీతి జింటా రోహిత్ శర్మతో మాట్లాడడమే ఈ వార్త వైరల్ కావడానికి ప్రధాన కారణం. వీరి ముచ్చట్ల తర్వాతే హిట్‌మ్యాన్ వచ్చే ఏడాది పంజాబ్ కింగ్స్‌కు ఆడనున్నాడనే వార్తలకు ప్రాధాన్యత ఏర్పడింది. ఇప్పుడు ఈ రూమర్స్ పై ప్రీతీ జింటా స్వయంగా స్పందించింది. ‘ప్రస్తుతం వస్తున్న పూర్తిగా నిరాధారమైన, తప్పుడు . రోహిత్ శర్మ అంటే నాకు చాలా గౌరవం. నేను ఆయనకు పెద్ద అభిమానిని. కానీ పంజాబ్ కింగ్స్ జట్టులో చేరడం గురించి నేను అతనితో చర్చించలేదు లేదా అలాంటి ప్రకటన చేయలేదు. మా టీమ్ కెప్టెన్ శిఖర్ ధావన్ అంటే నాకు చాలా గౌరవం. ఇప్పుడు మా జట్టు చాలా బాగుంది. ప్రస్తుతం మా దృష్టంతా ఐపీఎల్ టైటిల్ గెలవడంపైనే ఉంది. కాబట్టి ఇలాంటి వార్తలను నమ్మవద్దు’ అని ప్రీతి జింటా సామాజిక మాధ్యమాల వేదికగా కోరింది.మెగా వేలం ఉంటుంది. ఒకవేళ రోహిత్ శర్మను ముంబై ఇండియన్స్ ముందు విడుదల చేస్తే, అతను వేలంలోకి రావొచ్చు. ఈ సమయంలో, కొన్ని ఫ్రాంచైజీలు హిట్‌మ్యాన్‌ను కొనుగోలు చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. తద్వారా పంజాబ్ కింగ్స్ ఫ్రాంచైజీ కూడా రోహిత్ శర్మను కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తుందని చెప్పవచ్చు.




## మహేంద్రుడి ఎంట్రీ అట్లుంటది మరి డికాక్ భార్య సాషా కీలక పోస్టు పోస్టు

మహేంద్రసింగ్ ధోని.. ఈ పేరు గురించి క్రికెట్ అభిమానులకు ఎంత చెప్పినా తక్కువే. అది ఆ పేరుకున్న క్యాపబిలిటీ. మహేంద్రసింగ్ ధోని గ్రౌండ్ లో ఉంటే వచ్చే కిక్కే వేరు. శుక్రవారం నాడు ఐపీఎల్ 2024 సీజన్ లో భాగంగా లక్నో వేదికగా చెన్నై సూపర్ కింగ్స్, లక్నో సూపర్జైయింట్స్ మ్యాచ్ జరిగిన సంఘటన తెలిసిందే. ఇందులో లక్నో విజయం సాధించింది. అయితే శుక్రవారం నాడు మ్యాచ్లో లక్నో స్టేడియంలో మెజారిటీ ప్రేక్షకులు చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోని కి పెద్ద ఎత్తున సపోర్టుగా నిలిచి చెన్నై సూపర్ కింగ్స్ జెర్సీలు ధరించి ఆయన పట్ల ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. నిజానికి గ్రౌండ్ లోని దృశ్యాలను చూస్తే మాత్రం మ్యాచ్ ఖచ్చితంగా చెన్నై నగరంలో జరుగుతుందంటే కచ్చితంగా నమ్మేస్తారు. ఇలాంటి సమయంలో ధోని బ్యాటింగ్ కోసం గ్రౌండ్ లోకి వచ్చే సమయంలో అయితే చెవులు చిల్లులు పడటం ఖాయం. నిజంగా అలా ఉంటుంది ధోని క్రేజ్. శుక్రవారం నాడు ధోని గ్రౌండ్ లోకి రావడం కాస్త ఆలస్యమైన కేవలం 9 బంతులలో ఏకంగా మూడు ఫోర్స్, 2 సిక్సర్లు సహాయంతో 28 పరుగులు రాబట్టాడు. దాంతో గ్రౌండ్లో ధోని నామస్మరణ హోరెత్తింది.ఇక ఈ విషయం సంబంధించి.. తాజాగా లక్నో సూపర్ జెయింట్స్ ఓపెనర్, సౌత్‌ఆఫ్రికా స్టార్ క్రికెటర్ క్వింటన్ డికాక్ భార్య సాషా పోస్టు చేయడంతో అది కాస్త వైరల్ గా మారింది. మహేంద్రసింగ్ ధోని బ్యాటింగ్ చేసేందుకు గ్రౌండ్ లోకి వస్తున్న సమయంలో గ్రౌండ్ లోని ధ్వని తీవ్రత ఏకంగా 100 డెసిబల్స్‌ను దాటేసింది. గ్రౌండ్లో ఎక్కడ చూసినా ధోని నామస్మరణ. అలా కేవలం ఒక్క పది నిమిషాల పాటు ఇలాగే ఉండిపోతే మనలో ఎవరికైనా తాత్కాలిక వినికిడి లోపం రావడం ఖాయం అంటూ తన స్మార్ట్ వాచ్ చూపించిన సందేశాన్ని ఆవిడ పోస్ట్ చేసింది. అలాగే తల కొట్టుకుంటున్నట్లుగా ఓ ఎమోజిని కూడా జత చేసింది. ఇక ఈ పోస్టు చూసిన ధోని ఫ్యాన్స్ ఆ పోస్ట్ పై తెగ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ధోని తలా అంటే ఓ ఎమోషన్.. అది కేవలం అతనికి మాత్రమే సాధ్యమవుతుందంటూ.. అందుకే జోరు, హోరు ఏదేమైనా మనోడి లెవలే వేరు అంటూ కామెంట్స్ వర్షం కురిపిస్తున్నారు.

## ఢిల్లీలో టీ20 చరిత్రనే హైదరాబాదోళ్లు మార్చేస్తారు



ఢిల్లీ క్యాపిటల్స్ వర్సెస్ సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య మ్యాచ్ జరుగుతుంది. దీనిపై మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా స్పందించాడు. ఇప్పటి వరకు సన్ రైజర్స్ హైదరాబాద్ బ్యాటింగ్ తీరు చూస్తుంటే ఈసారి కూడా 300 పరుగులు చేయగలమని చెప్పవచ్చని అన్నాడు. ఆకాష్ చోప్రా ప్రకారం, ఢిల్లీ మైదానం చిన్నది. ఇటువంటి పరిస్థితిలో, సన్‌రైజర్స్ బ్యాట్స్‌మెన్ దానిని పూర్తి ప్రయోజనాన్ని పొందగలరు. ఢిల్లీ క్యాపిటల్స్ ఇప్పటి వరకు ఆడిన 7 మ్యాచ్‌ల్లో మూడింటిలో విజయం సాధించగా, 4 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ప్రస్తుతం ఆ జట్టు వద్ద 6 పాయింట్లు ఉన్నాయి. కానీ, వారు తమ గత రెండు మ్యాచ్‌లను గెలుచుకున్నారు. ఈసారి వారి జోరు కొనసాగాలని కోరుకుంటున్నారు. మరోవైపు సన్‌రైజర్స్ హైదరాబాద్ కూడా 6 మ్యాచ్‌ల్లో 4 గెలిచి రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. వారికి 8 పాయింట్లు ఉన్నాయి. ఈ మ్యాచ్‌లో గెలిచి రెండవ స్థానంలో నిలిచేందుకు ప్రయత్నిస్తుంది. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక స్కోరు సాధించిన జట్టుగా సన్‌రైజర్స్ హైదరాబాద్ రికార్డు సృష్టించింది. %=జదీ%తో జరిగిన మ్యాచ్‌లో 287 పరుగులు చేసి చరిత్ర సృష్టించింది. ఆ మ్యాచ్‌లో ట్రావిస్ హెడ్ అద్భుత సెంచరీతో ఆకట్టుకున్నాడు. ఆకాష్ చోప్రా ప్రకారం, ఈసారి కూడా హైదరాబాద్ నుంచి అదే రకమైన తుఫాన్ బ్యాటింగ్ చూడవచ్చు. తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన ఆకాశ్ చోప్రా.. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తమ సొంతమైదానంలోనే కాదు.. ప్రత్యర్థుల మైదానంలోనూ దంచి కొడుతున్నారు. గతసారి బెంగళూరులో 287 పరుగుల రికార్డ్ స్కోరే ఇందుకు కారణంగా నిలిచింది. ట్రావిస్ హెడ్ కూడా త్వరలో 300 ఫిగర్ సాధిస్తామని చెప్పిన సంగతి తెలిసిందే. ఢిల్లీ మైదానం కూడా భారీ షాట్లు ఆడటానికి వీలుగా ఉంటుంది. ఈ మ్యాచ్‌లో చాలా ఉత్కంఠభరితమైన పోటీని చూడవచ్చు. ఈ మ్యాచ్‌లో ఇరు జట్లూ మంచి జోరుతో బరిలోకి దిగడమే ఇందుకు కారణం’ అంటూ చెప్పుకొచ్చాడు. ఢిల్లీ క్యాపిటల్స్: పృథ్వీ షా, డేవిడ్ వార్నర్/సుమిత్ కుమార్, జేక్ ఫ్రేజర్-మెక్‌గర్క్, ట్రిస్టన్ స్టబ్స్, షాయ్ హోప్, రిషబ్ పంత్ (కీపర్/కెప్టెన్), అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, ఇషాంత్ శర్మ, ముఖేష్ కుమార్, ఖలీల్ అహ్మద్.

ఇంపాక్ట్ ప్లేయర్: అభిషేక్ పోరెల్.

సన్‌రైజర్స్ హైదరాబాద్: ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఐడెన్ మార్క్‌రామ్, హెన్రిచ్ క్లాసెన్ (కీపర్), అబ్దుల్ సమద్, నితీష్ రెడ్డి, షాబాజ్ అహ్మద్, పాట్ కమిన్స్ (కెప్టెన్), భువనేశ్వర్ కుమార్, జయదేవ్ ఉనద్కత్, టి. నటరాజన్.

ఇంపాక్ట్ ప్లేయర్: మయాంక్ మార్కండే.

స్క్వాడ్‌లు: సన్‌రైజర్స్ హైదరాబాద్: అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్ (కీపర్), ఐడెన్ మార్క్‌రామ్, అబ్దుల్ సమద్, నితీష్ రెడ్డి, షాబాజ్ అహ్మద్, పాట్ కమిన్స్ (కెప్టెన్), భువనేశ్వర్ కుమార్, జయదేవ్ ఉనద్కత్, టి నటరాజన్, మయాంక్ మార్కండే, ఉమ్రాన్ మాలిక్, అన్మోల్‌ప్రీత్ సింగ్, గ్లెన్ ఫిలిప్స్, రాహుల్ త్రిపాఠి, వాషింగ్టన్ సుందర్, ఉపేంద్ర యాదవ్, ఝటావేద్ సుబ్రమణ్యన్, సన్వీర్ సింగ్, విజయకాంత్ వియాస్కాంత్, ఫజల్హక్ ఫరూఖీ, మార్కో జాన్సెన్, ఆకాష్ మహరాజ్ సింగ్, మయాంక్ అగర్వాల్.

ఢిల్లీ క్యాపిటల్స్: పృథ్వీ షా, జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్, అభిషేక్ పోరెల్, షాయ్ హోప్, రిషబ్ పంత్(కీపర్/కెప్టెన్), సుమిత్ కుమార్, ట్రిస్టన్ స్టబ్స్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, ముఖేష్ కుమార్, ఇషాంత్ శర్మ, ఖలీల్ అహ్మద్, కుమార్ కుషాగ్రా, ప్రవీణ్ దూబే, లలిత్ యాదవ్, లిజాద్ విలియమ్స్, డేవిడ్ వార్నర్, ఝే రిచర్డ్‌సన్, అన్రిచ్ నార్జే, యష్ ధుల్, మిచెల్ మార్ష్, రికీ భుయ్, రసిఖ్ దార్ సలామ్, విక్కీ ఓస్త్వాల్, స్వస్తిక్ చికారా.




## క్షణకాలం పాటు దినేష్ కార్తీక్ కి నోట వెంట మాటలు రాలేదు


ప్రస్తుతం ఐపీఎల్ 17వ సీజన్ సజావుగా సాగుతుంది. కుర్ర బ్యాట్స్మెన్స్ వారే స్థానాల సుస్థిరం చేసుకోవడానికి ఎంతగానో శ్రమించి పరుగులను చేపడుతున్నారు. ఇకపోతే ప్రస్తుత సీజన్లో రాయల్ ఛాలంజెర్స్ బెంగళూరు మరోసారి పేలవ ప్రదర్శనను చేస్తుంది. ఈ సీజన్ లో ఇప్పటివరకు ఏడు మ్యాచ్లు ఆడిన ఆర్సిబి కేవలం ఒక్క మ్యాచ్ మాత్రమే గెలిచి పాయింట్ల పట్టికలో చిట్టచివర ఉంది. ఈ క్రమంలో చివరి మ్యాచ్ ఆడిన ఆర్సిబి ప్లేయర్లు.. వారి తర్వాత మ్యాచ్ కొరకు ఏకంగా ఐదు రోజుల విరామ సమయం దొరికింది. దీంతో ఆటగాళ్లు కాస్త సరదాగా గడుపుతున్నారు. ఈ క్రమంలోనే ఆర్సిబి ఆటగాడు దినేష్ కార్తీక్ ప్రశ్న - జవాబులు అంటూ ఓ సరదా ప్రోగ్రాంని బెంగళూరు ఫ్రాంచైజ్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో దినేష్ కార్తీక్ తో విరాట్ కోహ్లీ, డూప్లిసిస్, రజత్ పటిదార్, హైదరాబాద్ స్టార్ బౌలర్ మహమ్మద్ సిరాజ్ లు పాల్గొన్నారు. అయితే ఇంటర్వ్యూలో భాగంగా దినేష్ కార్తీక్ మిగతా వారికి ఓ భిన్నమైన ప్రశ్న వేశాడు. ఇందులో భాగంగా క్రికెట్ లో కాకుండా ఇతర ఆటగాళ్లలో నా ఫేవరెట్ స్పోర్ట్స్ పర్సన్ ఎవరు అని కార్తీక్ అడగగా.. దానికి వెంటనే కోహ్లీ సమాధానం చెబుతూ., ‘మీ భార్య’ అంటూ బదిలిచ్చాడు. దాంతో క్షణకాలం పాటు దినేష్ కార్తీక్ కి నోట వెంట మాటలు రాలేదు. ఆ తర్వాత తెరుకొని దినేష్ కార్తీక్ మాట్లాడుతూ.. ఇది కచ్చితంగా గొప్ప సమాధానం., కానీ నా మైండ్ లో వేరే సమాధానం ఉంది. కాకపోతే నేను దీనిని కాదని చెప్పలేని సమాధానం ఇచ్చేవు అని కార్తీక్ కోహ్లీని అన్నాడు. ఇకపోతే కార్తీక్ భార్య దీపిక పల్లికల్. ఈవిడ ఇండియా టాప్ ర్యాంక్ స్క్వాష్ ప్లేయర్. వీరిద్దరూ 2017లో వివాహం చేసుకున్నారు. వీరికి ఇరువురు పిల్లలు కూడా ఉన్నారు. ప్రస్తుతం ఈ సంభాషణకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

## ఇరుజట్ల కెప్టెన్లకు బిసిసిఐ ఫైన్




ఐపీఎల్ 17 సీజన్ లో భాగంగా శుక్రవారం నాడు చెన్నై సూపర్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్ల మధ్య హోరాహోరి మ్యాచ్ జరిగింది. చివరకు లక్నో సూపర్ జెయింట్స్ విజయాన్ని అందుకుంది. లక్నోలోని ఏకనా స్టేడియం వేదికంగా జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి మొదట సీఎస్కే ను బ్యాటింగ్ కు ఆహ్వానించింది లక్నో సూపర్ జెయింట్స్. దాంతో బ్యాటింగ్ మొదలుపెట్టిన చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఆటగాళ్లు మొదటగా అంతగా రాణించలేదు. చివర్లో రవీంద్ర జడేజా అజయ అర్థ శతకం, అలాగే మహేంద్ర సింగ్ ధోని 9 బంతులలో 28 పరుగులు చేయడంతో 20 ఓవర్లలో సిఎస్కే 6 వికెట్లు నష్టపోయి 176 పరుగులను చేయగలిగింది. ఇక లక్ష ఛేదనలో లక్నో బ్యాట్స్మెన్స్ మెరుపు ఇన్నింగ్స్ ని మొదలుపెట్టారు. ఇందులో భాగంగా జట్టు కెప్టెన్ రాహుల్, మరో ఓపెనర్ డికాక్ ఇద్దరు అర్థ సెంచరీలు చేయడంతో వారి విజయం వైపు బాటలు వేశారు. ఇక చివర్ లో నికలస్ పురాన్, మార్కస్ స్టాయినిస్ కలిసి విజయాన్ని పూర్తి చేశారు. ఈ విషయం ఇలా ఉండగా.. ఈ మ్యాచ్ లో ఇరు జట్లు స్లో ఓవర్ రేట్ మైంటైన్ చేయడంతో ఐపీఎల్ ప్రకారం నిర్ణీత సమయంలో బౌలింగ్ పూర్తి చేయనందున ఇరుజట్ల కెప్టెన్లకు బిసిసిఐ ఫైన్ వేసింది. ఇద్దరికీ మొదటి తప్పిదం కాబట్టి ఒక్కొక్కరికి రూ. 12 లక్షల జరిమానాను బిసిసిఐ విధించింది. ఇదే తప్పు మరోసారి జరిగినట్లయితే కెప్టెన్ కు 24 లక్షల జరిమానాతో పాటు జట్టులో భాగమైన ఆటగాళ్ల ఫీజులో ఒక్కొక్కరికి 25% కోత, లేకపోతే ఆరు లక్షల రూపాయల ఫైన్ విధించడం జరుగుతుంది. ఇక ఈ సీజన్లో ఇప్పటివరకు రిషభ్ పంత్, శుబ్‌మన్ గిల్, సంజూ సామ్సన్, శ్రేయస్ అయ్యర్, హార్దిక్ పాండ్యా జరిమానా బారిన పడగా తాజాగా కేఎల్ రాహుల్, రుతురాజ్ గైక్వాడ్ కూడా ఈ జాబితాలో చేరారు.

## టిమ్ డేవిడ్, పోలార్డ్‌లకు బీసీసీఐ భారీ షాక్..



ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు ముంబై బ్యాటింగ్ కోచ్ కీరన్ పొలార్డ్, జట్టు బ్యాటింగ్ ఆల్ రౌండర్ టిమ్ డేవిడ్‌లకు బీసీసీఐ భారీ షాక్ ఇచ్చింది. ఏప్రిల్ 18న ముంబై ఇండియన్స్, పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వీరిద్దరూ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించారంటూ భారీ జరిమానా విధించింది. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఐపీఎల్ నిబంధనలను ఉల్లంఘించి క్రీజులో ఉన్న సూర్యకుమార్‌కు డీఆర్ఎస్ తీసుకోమని డేవిడ్, పొలార్డ్ సైగలు చేశారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఇద్దరు సైగలు చేయడాన్ని గమనించిన పంజాబ్ కింగ్స్ జట్టు కెప్టెన్ సామ్ కరణ్.. ఈ చర్యను ఫీల్డ్ అంపైర్ దృష్టికి తీసుకెళ్లాడు. అయితే ఆ సమయంలో ఫీల్డ్ అంపైర్ కరణ్ మాటలను పెద్దగా పట్టించుకోలేదు. ఇప్పుడు నిబంధనలను ఉల్లంఘించినందుకు వీరిద్దరికి బీసీసీఐ జరిమానా విధించింది. దీని ప్రకారం వీరిద్దరూ మ్యాచ్ ఫీజులో 20 శాతం పెనాల్టీగా చెల్లించాలి. మ్యాచ్ రిఫరీ ముందు విచారణ సందర్భంగా టిమ్ డేవిడ్, పొలార్డ్ తమ తప్పును అంగీకరించారు. దీంతో ఇద్దరికి జరిమానాతో సరిపెట్టింది బీసీసీఐ. ‘ఇద్దరికి జరిమానా విధించాం. టిమ్ డేవిడ్ , పొలార్డ్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.20 ప్రకారం లెవల్ 1 నేరానికి పాల్పడ్డారు. దీని కారణంగా, డేవిడ్ మరియు పొలార్డ్‌లకు వారి మ్యాచ్ ఫీజులో 20 శాతం కోత విధించాం’ అని %ూూ% తెలియజేసింది. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అర్షదీప్ సింగ్ 15వ ఓవర్ వేశాడు. ఈ సమయంలో స్ట్రైక్‌లో ఉన్న సూర్యకుమార్‌కి డగౌట్ నుంచి వైడ్ బాల్ కోసం డీఆర్ఎస్ తీసుకోవాలని వారిద్దరూ సూచించారు. వీరిద్దరి సైగతో సూర్యకుమార్ డీఆర్ఎస్ తీసుకున్నారు. దీంతో అంపైర్ దానిని వైడ్‌గా ప్రకటించాల్సి వచ్చింది. దీనిపై పంజాబ్ కింగ్స్ కెప్టెన్ కూడా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ వివాదం కారణంగా డేవిడ్, పోలార్డ్ లపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ట్రోలింగ్ కూడా జరిగింది.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com